# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 26 - జూలై - 2025 : పేజీలు 12


## వసుంధర దేవి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభోత్సవాలు – భూమి పూజలు



**హిందూపురం జులై 25 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరివసుంధరదేవి శుక్రవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం – భూమి పూజలు చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోని గోళ్ళాపురం పారిశ్రామికవాడలో రూ. 3 కోట్లతో నూతనంగా నిర్మించిన

మిగతా 2లో

## నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహమే

# నన్ను ఇంత దూరం తీసుకొచ్చింది



- ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేను
- ధర్మవరపు కొండన్న వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- వెంకటాపురంలో పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమం, సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు
- 5.11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం జూలై 25 మనంన్యూస్ :** రాప్తాడు నియోజక వర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద ఎమ్మెల్యే పరిటాల సునీత సాయం అందించారు. వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో 7 మందికి ఐదు లక్షల 11 వేల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్న సమయంలో ఇది తమకు ఉపయోగ పడుతుందన్నారు . ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని ఈ సందర్భంగాఎమ్మెల్యే సునీత అన్నారు. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య శ్రీ వర్తించని వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందు తుంటారన్నారు. ఇలాంటి వారికి కూడా అండగా ఉండాలన్న ఉద్దేశ్యం తోనే ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో



## బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను వేగవంతంగా గుర్తించండి

- డాక్యుమెంటేషన్ త్వరితగతిన అప్లోడ్ చేయండి
- ఈకేవైసి పూర్తి చేయాలి
- అధికారులు ప్రతివారం వసతి వసతి గృహాలను సందర్శించాలి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి జూలై,25 మనం న్యూస్ :** బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను గుర్తిం చడంలో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి4, బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక, నమోదు, గ్రామ సభలు, ప్రభుత్వ పథకాల సేవలు, ప్రజాస్పం దనలు వంటి వివిధ అంశాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తాసిల్దార్లుతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక, నమోదు క్షేత్రస్థాయిలో

మిగతా 2లో

## శిక్షణ కాలం పూర్తి చేసుకున్న ట్రైనీ డీఎస్పీని సన్మానించిన జిల్లా ఎస్పీ



**పుట్టపర్తి జూలై25 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో శిక్షణ కాలం పూర్తి చేసుకున్న ట్రైని డిఎస్పి ఉదయ పావనిని జిల్లా ఎస్పీ వి.రత్న సన్మానించారు. ట్రైనింగ్ అనంతరం డీఎస్పీగా శిక్షణ నిమిత్తం జిల్లాకు కేటాయించడం జరిగింది జిల్లాలో శిక్షణ కాలంలో ధర్మవరం, కదిరి, మడకశిర, నల్లమాడ, ఆమడగూరు ప్రాంతాలలో 25, వారల పాటు, కేసుల ఇన్వెస్టిగేషన్ బందోబస్తు రికార్డులు పోలీసుల నిర్వహించాల్సిన విధులపై శిక్షణ పొందారు. శిక్షణ కాలం పూర్తిచేసుకుని తిరిగి వెళుతున్న ట్రైన్ డిఎస్పీ ఉదయ పావని ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేసి సన్మానిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ అంటేనే ఎంతో సవాళ్లతో కూడుకున్నదని శిక్షణ కాలంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఎవరైతే బాగా కష్టపడి పని నేర్చుకుంటారో భవిష్యత్తులో ముందుకెళ్తారన్నారు. ట్రైని డిఎస్పి ఉదయ పావనికి, అప్పగించిన ప్రాంతాలలో విధులు చక్కగా నిర్వహించి శిక్షణ కాలాన్ని పూర్తి చేసుకున్నారని ఈ సందర్భంగా అభినందించారు. బందోబస్తు కష్టతరమైన కేసులలో కూడా బాగా పనిచేశారని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని

మిగతా 2లో

# నువ్వా...నేనా

- వాడి వేడిగా సర్వసభ్య సమావేశం
- ప్రజా ప్రతినిధి అధికారి అనే భావన లేకుండా వాదనలు
- రాజకీయాలు మాని అభివృద్ధికి పాటుపడాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు హితువు
- అసహనంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు

**ఆత్మకూరు జులై 25మనంన్యూస్ :** మండల పరిషత్ అధ్యక్షులు అంటే మండలంలోని అభివృద్ధి పనులకు ప్రధాన పాత్ర వహించాల్సిన ప్రథమ పౌరుడు లాంటివాడు.... వా ఎంపీడీవో అంటే ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో క్రియాశీలక పాత్ర వహించాల్సి ఉంటుంది అయితే ఇరువురు వారి వారి విధి నిర్వహణ బాధ్యతను మరిచి నువ్వా.... నేనా... సై... సై...అంటూ పందెంలో ఆవేశంతో ఊగిపోయే పందెం కోళ్ల లా విధి నిర్వహణ తీరు జరిగింది?. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఆత్మకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో వైసిపి ఎంపీపీ సుబ్బరహేమలత అధ్యక్షతన ప్రజా సమస్యలపై సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ప్రధానంగా ఎంపీపీ హేమలత ఎంపీడీవో విజయలక్ష్మి

మిగతా 2లో



## పదోన్నతులు కల్పించాం...మెరుగైన విధులతో మంచి సేవలు అందించండి

- జిల్లా ఎస్పీ జగదీష్
- జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పదోన్నతి పొందిన ఎస్ఐలు



**అనంతపురం క్రైమ్ జూలై 24 మనం న్యూస్ :** ఏఎస్సైలు నుండీ ఎస్సైలుగా పదోన్నతులు కల్పించాం. మెరుగైన విధులతో ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు. అనంతపురం జిల్లాలలో పని చేస్తున్న 1990 బ్యాచ్ కు చెందిన 24 మంది ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి కల్పించారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో కలిసి పదోన్నతి పొందిన ఎస్సైలు శుక్రవారం ఎస్పీ ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యుడు మరియు ఎస్సైగా పదోన్నతి పొందిన సాకే త్రిలోక్ నాథ్ జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనతి కాలంలోనే వేగంగా పదోన్నతులు ఇవ్వడంలో జిల్లా ఎస్పీ తీసుకున్న చొరవ, కృషి పట్ల వీరంతా హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతి పొందిన ఎస్సైలతో పాటు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కాలం పూర్తి చేసుకున్నట్రైనీ డీఎస్పీని సన్మానించిన జిల్లా ఎస్పీ

ఎస్పీ సూచించారు. జిల్లాలో శిక్షణ కాలంలో చక్కగా విధులు నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ ఎంతో సహకారం అందించారని వారి సహకారం వల్లే తాను అన్ని విషయాలపై పట్టు పెంచుకోవడంతోపాటు శిక్షణ కాలాన్ని పూర్తి చేశానని ఈ సందర్భంగా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డీఎస్పీ శిక్షణ కాలంలో నిర్వహించిన విధులు, కేసులు వంటి విషయాలను ప్రొజెక్టర్ ద్వారా స్క్రీన్ పై చూపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ ఐ వలి, మహేష్, డిసీఆర్ బి ,సోషల్ మీడియా సిఐలు శ్రీనివాసులు ,మోహన్ , ఆర్ఎస్ఐలు, వెంకటేశ్వర్లు, వీరన్న, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, పోలీస్ అధికారుల రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య కుమార్, ఏఎస్ఐలు షౌకత్ వలీ ,శ్రీరాములు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహమే నన్ను ఇంత దూరం తీసుకొచ్చింది

సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు.ఆరోజు నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహం సహకారమే నన్ను ఇంత దూరం తీసుకొచ్చిందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే సునీత తండ్రి ధర్మవరపు కొండన్న వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఘాట్ వద్ద ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్ వంటి సామాగ్రి అందజేశారు. ఆ తర్వాత యల్లమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తన తండ్రితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుంచి ఆయన ప్రోత్సాహం వలనే ఈ స్థాయికి వచ్చానన్నారు. పరిటాల రవి మరణం సమయంలో ఆయన నాకు ఎంతో అండగా నిలిచి మనో ధైర్యాన్ని ఇచ్చారన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేయడం చూసి.. ఎంతో ఆనందించే వారని సునీత అన్నారు.

# నువ్వా...నేనా

బాధ్యతాయుతంగా సమావేశం జరపాలి అయితే ఇరువురు తమ తమ విధులలో యుగోలకు వెళ్లిన తీరు పలువురు ప్రజా ప్రతినిధులు పలు శాఖల అధికారుల కు అసహనంగా మారింది బాధ్యత మరిచి ప్రజా సమస్యలు చర్చించకుండా తమకున్న బేధాభిప్రాయ కారణంగా ప్రభుత్వ లక్ష్యం మరిచి ఒకరినొకరు వాదనలు చేసుకున్నారు. గ్రహించిన రాప్తాడు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు కలుగజేసుకుని మండల ఉన్నత స్థాయిలో ఉన్న మీరు ఇలా వ్యవహరించడం మంచిది కాదని రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని వారికి హితువు పలికారు. అనంతరం సర్వసభ్య సమావేశం ప్రారంభించారు విద్యాధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా 4,800 విద్యార్థులకు అందాయని కొన్ని కారణాలవల్ల వెయ్యి మందికి అందాల్సి ఉందని తెలిపారు బడి మానేసిన పిల్లలు ఓపెన్ పరీక్ష విధానానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల నుండి ఉత్తీర్ణులైన టాప్ ఫైవ్ మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలనిఈసందర్భంగాతీర్మానంచేశారు.పంచాయతీరాజ్ జేఈ మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులతో మండలంలోని అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఇంకా కావాల్సినవారు మెజర్మెంట్ ద్వారా తమను సంప్రదిస్తే రోడ్డు నిర్మాణాలకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ శివకుమార్ మాట్లాడుతూ గ్రామాలలోని మంచినీటి పథకాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నేటి సమస్య రాకుండా చూసుకుంటున్నామన్నారు శాఖల అధికారులు వారి వారి విధి నిర్వహణ వివరాలను సమావేశంలో వివరించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధశాఖలకుసంబంధించినఅధికారులు సచివాలయాల సిబ్బందిపాల్గొన్నారు

## గౌనిపల్లిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**ఓడి చెరువు, జులై 25, మనంన్యూస్ :** మండలంలోని గౌనిపల్లిలో పుట్టపర్తికి చెందిన పీస్ వెల్ఫేర్ సొసైటీ డాక్టర్ బొగ్గు సురేష్ వారి సహకారంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిభిరంలో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. మరో 20 మందికి కంటి అద్దాలు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మల్లెల రమేష్, ప్రధానోపాధ్యాయురాలు .విజయమ్మ , పాఠశాల ఉపాధ్య బృందం , ఎం ఎల్ హెచ్ పి వసుంధర, ఆరోగ్య కార్యకర్త ఇందిరమ్మ ఆశ కార్యకర్తలు ఉమ,సుశీలమ్మ హాస్పిటల్ స్టాఫ్ షానవాజ్, సుధాకర్, మోహన్, స్రవంతి, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు

## బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను వేగవంతంగా గుర్తించండి

వేగవంతంగా పూర్తిచేసి తప్పక ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. అందరూ అధికారుల సమన్వయంతో గ్రామ సభలను నిర్వహించి వారి వద్ద నుండి సానుకూల ప్రజా స్పందనలను సేకరించాలని అన్నారు. ఆయా క్షేత్రస్థాయిలో ఉన్న కార్యాలయాల డాక్యుమెంటేషన్ అప్లోడింగ్ వేగవంతంగా చేయాలని అన్నారు. సచివాలయాలలో బదిలీలు జరిగిన కారణంగా లోటుపాట్లు లేకుండా ఆగస్టు 1వ తేదీన పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఏమాత్రం నిర్లక్ష్యం, జాప్యం చేయకుండా ఉండాలన్నారు. ఆయా మండలాలలో ఉన్న వసతి గృహాలకు అధికారులు వారంలో ఒక మారు సందర్శించి త్రాగునీరు సరఫరా, నీటి పైపులైన్ల మరమ్మతులు తదితరాలు తనిఖీ చేసి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు. అలాగే ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు తప్పక నీటిని వేడి చేసి చల్లార్చి త్రాగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆయా మండలాల ఎంపీడీవోలు తల్లికి వందనం కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలనివెంటనేతగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకేవైసీ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మైగ్రేషన్ నాణ్యతగా చేయాలని పొరపాట్లకు తావివ్వరాదని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సేవలపై ప్రజల నుండి సానుకూల ప్రజాస్పందనలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ వీడియో



కాన్ఫరెన్స్లో సిపిఓ విజయకుమార్, డిఆర్డిఎ పి డి నరసయ్య, ఎస్డిసిలు సూర్యనారాయణ రెడ్డి, రామసుబ్బయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, సర్వ శిక్ష పిఓ జయరాజు, డిప్యూటీ సీఈఓ జెడ్పి తదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వసుంధర దేవి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభోత్సవాలు - భూమి పూజలు

విద్యుత్ సబ్ స్టేషన్ను ప్రారంభించారు. లేపాక్షి నవోదయ పాఠశాలలో హెరిటేజ్ కంపెనీ సియస్ ఆర్ నిధుల క్రింద రూ.8 లక్షలతో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ గీజర్స్ ను ప్రారంభించారు. యన్ ఆర్ ఈ జీ యస్ నిధులు కింద రూ.1 కోటి. లతో దేమకేతేపల్లి నుండి తమ్మినాయనపల్లి వరకు నిర్మించే సిసి రహదారి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఇక యన్ ఆర్ ఈ జీ యస్ నిధులతో రూ.3 కోట్లతో బిసలమనేపల్లి నుండి ఓబుళాపురం వరకు నూతనంగా నిర్మించిన బిటి రహదారిని వెంకటాపురం గ్రామంలో ప్రారంభించారు.ఇక సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో రూరల్ మండలం వివర్స్ కాలనీలోను, మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిది తొమ్మిది వార్డుల్లో ఆమె పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహిళలతో ఆమె మాట్లాడారు. అందరూ బాగున్నారా ? ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయా ?



తల్లికి వందనం, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గోళ్ళపురం విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. అందరికీ స్థానికముగా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని, మహిళలకు ఆ రోజు నుంచి పూర్తి స్వతంత్రం లభించినట్లు అవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆద్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయ కులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరన్న ,బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, రాము ,చక్కెరప్ప,వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి,కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ ,మాజీ జెడ్పిటిసి రామాంజనమ్మ , సింగిల్ విండో ప్రెసిడెంట్ ఆర్.చెన్నమ్మ, ప్రభుత్వ ఆసుపత్రిఅభివృద్ధికమిటీ సభ్యులు శ్రీదేవి, పొదుపు సంఘాల అధ్యక్షురాలు విజయలక్ష్మి, అంగన్వాడి కార్యదర్శి వెంకటలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో ఫిజియో థెరపి వైద్యశిబిరం : ఉచితంగా హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు

**ధర్మవరం జులై 25మనం న్యూస్ :** ధర్మవరం మండలంలోని ఆకుతోటపల్లిలో సంఘ సంస్కర్త అయ్యన్న 7వ వర్ధంతి సందర్భంగా కేతా లోకేష్ తన తండ్రి జ్ఞాపకార్థం శుక్రవారం ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరములో మోకాళ్ళ పట్టీలు ఫిజియో థెరపిస్ట్ సలహాల ద్వారా మోకాళ్ల నొప్పుల బాధితులకు అందజేశారు. అలాగే హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు.యువర్ ఫౌండేషన్ ప్రతినిధి పోలా ప్రభాకర్ నేత్రదాన ఆవశ్యకతను వివరించారు.గ్రామంలో నాగమ్మ ను నేత్రదానం కార్యకర్తగా నియమించారు. ఫిజియోథెరపీ రవితేజ కాలు ఫ్రాక్చర్ గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు.



జూబ్లీ కేర్ దయాగ్నస్టిక్ అధినేత డాక్టర్ జగదీష్ రేడియాలజిస్ట్ లు గ్రామస్తులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. రాబోవు కాలంలో వైద్య శిబిరాలకు అవసరమైన కుర్చీలను కేతా లోకేష్ అందజేశారు. గ్రామస్థాయిలో మార్పు గురించి ఆలోచించేవారు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సొసైటీ సామాజిక విభాగం సలహాదారులు డాక్టర్.సత్య నిర్ధారణ్ అధ్యక్షత వహిస్తూ అయ్యన్న ఆలోచనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పద్ధతిలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల వారు పాల్గొని నివాళులు అర్పించారు. సాంప్రదాయేతర వైద్య శిబిరాలలో భాగంగా ఫిజియోథెరపీ మెడికల్ సేవలు అందజేయడం సంతోషకరమని విన్సెంట్ ఫెర్రర్ హెల్త్ క్యాంపు ఆర్గనైజేషన్ కార్యదర్శి అశోక్, ఉప కార్యదర్శి నారాయణ స్వామిలు పేర్కొన్నారు. ఆరోగ్య కార్యకర్త అరుణ రక్త సేకరణ సేవలదించారు. ఈ సందర్భంగా ఫిజియోతెరపిస్ట్ రవితేజ మాట్లాడుతూ మున్ముందు ధర్మవరంలో కూడా ఫిజియోథెరపీ అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## విగ్రహ ప్రతిష్టాపన అన్నసంతర్పణకు బియ్యం విరాళం

### నియోజకవర్గ వాల్మీకి అధ్యక్షులు బండి కిష్టప్ప

**రాయదుర్గం జూలై 25 మనంన్యూస్ :** విగ్రహ ప్రతిష్టాపన అన్న దాన కార్యక్రమంకు బియ్యం ప్యాకెట్లను విరాళం వితరణ చేసిన వాల్మీకి సంఘం అధ్యక్షులురాయదుర్గంనియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప.వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో బియ్యం విరాళం వితరణ చేశారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర సభ్యులతో కలిసి విరాళం అందజేశారు. రాయదుర్గం మండలం డి.కొండాపురం లో ఆదివారం శ్రీ పల్లకి రంగనాథస్వామి విగ్రహ ప్రతిష్టాపన విషయమై స్వామివారి భక్తమండలి సభ్యులు, గ్రామ పెద్దలు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి ని కలుసుకొని స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన విషయమై తెలియపరచి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు అన్న సంతర్పణ కోసం 8 బ్యాగులు బియ్యం విరాళంగా అందించారు. విరాళం అందుకున్న స్వామివారి భక్తమండలి సభ్యులు మాట్లాడుతూ కుల, మత రాజకీయాలకతీతంగా అడిగిన తక్షణం తన వంతు సహాయంగా విరాళం అందించి తన దృక్పథం ను చాటుకున్నారని వారు కొని



యాడారు.తాను కష్టించి సంపాదించిన సంపాదనలో దేవాలయాలకు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు, పేదల వివాహాలకు, అన్న సంతర్పణ కార్యక్రమాలకు కాదనకుండా విరాళం అందజేస్తూ అన్ని సామాజిక వర్గాల వారి నుండి మనసున్న వ్యక్తిగా మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులుతలారి మల్లయ్య, మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి, లాలెప్ప, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల భీమరాజు, శ్రీ పల్లకి రంగనాథ స్వామిభక్తమండలిసభ్యులుమాజీసర్పంచ్రామ్మూర్తి,హనుమంతు, ఆంజనేయులు,గంగాధర్,వెంకటేశులు, నాగరాజు, హనుమంతప్ప, చంద్రన్న పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



**ఆలయ ధర్మకర్త డిసి ఈ శ్వరయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి వెండి వడ్డానం బహుకరణ**

**సోమందేపల్లి టౌన్ జూలై 25 మనంన్యూస్ :** జగన్మాత,సృష్టికర్త శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను మండల కేంద్రమైన సోమందేపల్లి లో ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆషాడ శుద్ధ అమావాస్య పర్వదినాన అమ్మవారి జయంతి జరపడం ఆనవాయితీ. కుల మతాలకతీతంగా హిందువులందరూ కలిసి సాంప్రదాయబద్ధంగా పండుగ వాతావరణంలో అమ్మవారు జయంతిని జరుపుకుంటారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారమాలు, అలంకరణలతో ఘనంగా నిర్వహిస్తారు. ఆషాడ మాసం చివరి రోజు అమావాస్య రోజున చౌడేశ్వరి దేవి జన్మించిందని పురాణాలు తెలుపుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి సుప్రభాత సేవతో పాటు, పలు అభిషేకాలు చేసి, పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో విశేషంగా అలంకరించారు. అనంతరం అష్టోత్తర నామావళి, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, మహామంగళ హారతి, తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య దంపతులు అమ్మవారికి వెండి వడ్డానాన్ని బహుకరించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మ వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేడుకలలో భాగంగా ఆలయ అర్చకులు చౌడేశ్వరి దేవి జన్మ దినాన్ని క్లుప్తంగా వివరిస్తూరాక్షసులను సంహరించుటకై ఆదిశక్తి యోగమాయచే విష్ణవంశమున మహిషాసురునకు కుమార్తెగా జన్మించిందని,పితృగండమున ఉద్భవించుటచే ఆమెచక శిలామందసమున బంధించి భూస్థాపితము చేసారని,శివుడు త్రిపురాసుర సంహారముచేయగా రాక్షసులు విజృంభించి శివుని చీకాకుపరచారని,ఆయుద్ధమున మిక్కిలి అలసిపోయిన శివుడు, ఆదిశక్తి భూస్థాపితము చేయబడిన ప్రదేశమునకు వచ్చి తన నుదుటి చమటను వ్రేలితో నూడ్చి అచట విడివాడని అప్పుడామె చమటబిందువులచే శిలామందసము బ్రద్దలై అందులో నుండి ఘోరభీకరరూపంలో శ్రీ వీర చౌడేశ్వరి ఉద్భ వించిందని, శివుడామెను రాక్షస సంహారిణి యగుదువని, పుత్రికగా నెరంగి, ఆమెకు ఖడ్గ, డమరుక, భిండివాల,చక్ర, త్రిశూల, పాశంబు మొదలుగా గల ఆయుధముల నొసంగి, ఆమెను ఆశీర్వదించాడని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య మాట్లాడుతూ అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారికి బర్త్ కేకును కట్ చేసి భక్తులకు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా అమ్మవారి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు నెలకొనాలని, ఆర్థిక అసమానతలు లేని రాష్ట్రంగా ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని, అభివృద్ధి పథంలో రాష్ట్రం ప్రజలు ప్రయాణించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ముఖ్యంగా మహిళలు చిన్నారులు హాజరై అమ్మవారి దీవెనలు పొందారు.



# పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

**రాయదుర్గంలో 26 మందికి రూ.17లక్షలు పంపిణీ చేసిన చేసిన ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం జూలై 25 మనంన్యూస్ :** అత్యవసర సమయాల్లో కార్పోరేట్ వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బెంగళూరు, అనంతపురం, బళ్లారి ఇతరత్ర ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేయించుకున్న 26 మందికి రూ.17 లక్షల చెక్కులు శుక్రవారం రాయదుర్గంలోని ఆయన స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఒక రాయదుర్గం నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.కోటి 20 లక్షలు డబ్బులు తీసుకువచ్చి పేదలందరికీ పంచడం జరిగిందన్నారు. అత్యవసర సమయాల్లో చికిత్స చేయించుకున్న కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న ప్రభుత్వం భారతదేశంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అని చెప్పడానికి ఎంతో ఆనందంగా ఉందన్నారు. బాధితులు అందరిని ఆదుకోవడానికి ఎప్పుడు ముందుంటాననీ హామీ ఇచ్చారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఇలాంటి వాళ్లు ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు పడతా ఉంటే వాళ్లకి కూడా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మండల కన్వీనర్లు గిరిమల్లప్ప, కురుబ హనుమంత, క్లస్టర్ ఇంఛార్జీ కాలవ సన్నన్న, సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ పన్నుల వసూలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి

▪ జిఎస్టీ పన్నుల వసూలుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయండి ▪ జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**పుట్టపర్తి, జూలై 25 మనంన్యూస్ :** జిఎస్టీ పన్నుల వసూలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని..ఇందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వాణిజ్య పన్నుల శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ హేమ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పన్ను దారుల నుండి జిఎస్టీ సక్రమంగా వసూలు చేయడానికి సంబంధిత శాఖాధికారులు కృషి చేయాలన్నారు. ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ నుంచి టాక్స్ పరిధిలోకి రాకుండా ఉన్న సంస్థలపై ప్రత్యేక నిఘా ఉంచాలని..ఒక వేళ టాక్స్ పరిధిలోకి వచ్చినట్లయితే వసూలు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ షేరింగ్ విధానాన్ని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. డీఫాల్టర్స్ బ్యాంక్ అటాచ్మెంట్ విషయంలో, లీడ్ బ్యాంక్తో పాటు ఇతర బ్యాంకులకు కూడా రిజిస్ట్రేషన్ డేటా బేస్ యాక్సెస్ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బిల్లుల చెల్లింపుల ముందు టాక్స్ డిడక్షన్ తప్పనిసరిగా అమలు చేసి రెవెన్యూ లోటును నివారించాలన్నారు.అన్ని ప్రొఫెషనల్ సర్వీసుల సంస్థలు, విద్యా సంస్థలు, ఇంజినీరింగ్, మెడికల్ ప్రొఫెషనల్స్ జీఎస్టీకి తప్పనిసరిగా నమోదు కావాల్సిందిగా ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో జీఎస్టీ రిజిస్టర్డ్ వార్డుల సమాచారం సేకరించి, పన్నులు విధించే ప్రక్రియను బలోపేతం చేయాలని సూచించారు.జిల్లాలో పన్నుల వసూలు పెంపునకు సంబంధిత శాఖలు, బ్యాంకులు, స్థానిక సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టరాదేశించారు.స్థిరాస్తుల గుర్తింపు, బకాయిల వసూళ్ల సందర్భంలో ఆస్తులను జప్తు చేయడంలో రెవెన్యూ శాఖ, పన్నులు ఎగవేస్తున్న నకిలీ పన్ను చెల్లింపుదారుల గుర్తింపు, కేసుల నమోదు, ఎన్డిపిఎస్కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసు శాఖ, మైనింగ్ లైసెన్సులు మంజూరు చేసే ముందు జియస్టి రిజిస్ట్రేషన్ ధృవీకరణ లైసెన్సుల పునరుద్ధరణ సందర్భంలో వాణిజ్య పన్నుల శాఖ (సి టి డి) నుండి "బకాయిలు లేవు" సర్టిఫికెట్లు పొందేందుకు నిబంధన విధించడం,వాణిజ్య పన్నుల శాఖ మైనింగ్ శాఖతో కలిపి సంయుక్త తనిఖీలు నిర్వహించడంలో మైనింగ్, జియాలజీ శాఖ, వాహన యజమానుల నుండి ప్రొఫెషన్ ట్యాక్స్ వసూళ్లలో రవాణా శాఖాధికారులు.. తమ సంపూర్ణ సహకారాన్ని వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించి పన్నుల వసూలులో తమ వంతు పాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జాయింట్ కమిషనర్ జె సి హేమ , డిసి. భాస్కర్ వలి, పుట్టపర్తి ఏసి చందు, హిందూపురంఏసిసురేందర్రెడ్డి,ఎసిటిఓ అమర్నాథ్ రెడ్డి, ఎల్డిఎం రమణ కుమార్, డిటివో కరుణ సాగర్రెడ్డి, తదితరు శాఖాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ ద్యామలాంభదేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,జూలై 25,మనంన్యూస్:** కుంచిటి వక్కలిగర సోమేనళ్ళి జానకల్లు గోత్రంవారి కులబాందవులకు కుల దేవత అయిన కర్నాటక లోని చిత్రదుర్గ జిల్లా,హిరే గుంటునూరు గ్రామంలో వెలసిన శ్రీ ద్యామలాంభ దేవికి శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు దేవస్థానంప్రధానపూజారప్ప మంజునాథ్ తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు జరిపి కుంకుమార్చనలు చేసి,వెండి,బంగారు ఆభరణాల కవాచాలతోప్రత్యేకఅలంకరణ చేసి, ప్రత్యేకంగా తులసి దళంతో తయారు చేసిన తులసి హారంతో అలంకరణ చేసి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం గావించారు.దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లా లకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రాతినిధ్య వార్షిక మహాసభ



**రొద్దం జూలై 25 మనంన్యూస్ :** రొద్దం మండలంలోని స్థానిక కార్యాలయం నందు అనంత సొసైటీ 26వ వార్షిక సీఈవో లావణ్య మరియు సుశీలమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు 2024 మరియు 25 కార్యక్రమాల నివేదిక ఆర్థిక నివేదిక పాలకవర్గ మార్పులు చేర్పులను సభ్యులకు నివేదించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టింబక్టు వ్యవస్థాపకులు బబ్లు గంగూలీ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా విద్య అన్ని రంగాలలో మహిళలు రాణించాలని పేర్కొన్నారు మహిళలు ఆర్థిక స్వావలంబన తోనే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు మండలంలో మహిళలు దాదాపుగా పదివేల మంది మహిళలు కలసికట్టుగా 18 కోట్లు లావాదేవీలతో సమర్థవంతంగా సొసైటీని నిర్వహిస్తున్నారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి టింబక్ట్ చెక్కభజనలు మరియు పాటలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు టింబక్ట్ కలెక్టివ్ మేనేజర్లు మహాశక్తి సీఈవో రమీజా, రవళి మరియు అనంత శక్తి సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు




# కేజీబీవీ పాఠశాలల్లో సీట్లు పెంచాలి

**బహుజన సమాజ్ పార్టీ యువజన విభాగం నాయకుడు నరేంద్ర**



**అనంతపురం జూలై 25 మనంన్యూస్ :** అనంతపురం, సత్యసాయి జిల్లాలో గల స్కూలులో మరియు హాస్టల్ సీట్లు పెంచి అనంతపురం యొక్క ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ మరియు జిసిడిఓ గారు 62 స్కూల్ గాను ఒక్కో హాస్టల్ కు 10 సీట్లు పెంచి మొత్తం 620 సీట్లు కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ యువసేన నాయకులు నరేంద్ర డిమాండ్ చేయడం జరిగింది. అందులో భాగంగా సీట్లు పెంచడమే కాకుండా హాస్టల్లోనే మౌలిక సదుపాయాలు తగ్గకుండా బడ్జెట్టు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరమే పెంచాలని కోరుతున్నాం. అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా పేద విద్యార్థుల పట్ల చరవ చూపాల్సిన బాధ్యత జిల్లా అడ్మినిస్ట్రేటివ్ కలెక్టర్ గారిది కలెక్టర్ గారు చొరవ తీసుకొని కేజీబీవీలో కానీ గురుకుల పాఠశాలలో కానీ ప్రతి హాస్టల్లో 10 సీట్లు కచ్చితంగా పెంచి అందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకొని బలుగు బడుగు వర్గాల వారికి తోడుగా నిలుస్తారని బిఎస్పి పార్టీ తరఫున కోరుతున్నాం.

## రొళ్ళ సింగల్ విండో అధ్యక్షుడు దాసిరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంను జయప్రదం చేయండి

– టిడిపి మండల కన్వీనర్ ఈరన్న



**రొళ్ల,జులై 25,మనంన్యూస్:** ఇదే నెల 27న మండలకేంద్రమైన రొళ్లలో నూతనంగా ఎంపికైన సింగల్ విండో అధ్యక్షుడుగా దాసిరెడ్డి ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమంను జయ ప్రదం చేయాల్సిందిగా టిడిపి రొళ్ల మండల కన్వీనర్ జికె ఈరన్న తెలిపారు. శుక్రవారం విలేకరులతో అయన మాట్లా డుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు మడకశిర రోడ్డులో గల సింగల్ విండో కార్యాలయం ఆవరణంలో ఎన్. దాసిరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఎ డిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి తదితరులు హాజరవుతారన్నారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, రొళ్ల మండల%శీ%లోని రైతాంగం అందరూ విచ్చేసి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమాన్ని జయ ప్రదంచేసి ఆశీర్వదించాల్సిందిగా మండల కన్వీనర్ ఈరన్న కోరారు.

## మాతృమూర్తి నరసమ్మకు ఘన నివాళులు

– తనయుడు మాజీ మంత్రి రఘువీరారెడ్డి దంపతులు



**మడకశిర,జులై 25,మనంన్యూస్:** తన మాతృమూర్తి స్వర్గీయ శ్రీమతి నరసమ్మకు తనయుడు మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ఘన నివాళు అర్పించారు. తన స్వగ్రామమైన నీలకంఠాపురంలో శుక్రవారం తల్లి నరసమ్మ 12వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి కుటుంబ సభ్యులు తన తండ్రి కావేరప్పగౌడ్,తల్లి నరసమ్మ సమాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లి తండ్రుల దీవెనలు అందుకుంటూ పెద్దాయన భవో ద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురంలో అంగన్వాడీ కేంద్రం 2 ఆకస్మిక తనిఖీ

– గుడిబండ సిడిపిఓ గంగరత్న

**అమరాపురం,జులై 25,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని అంగన్వాడీ కేంద్రం 2 ను గుడిబండ సీడీపీఓ గంగరత్న, సూపర్వైజర్ లు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పిల్లల హాజరు,పౌష్టిక ఆహారం, సరుకులు స్టాక్ రిజిస్టార్ లను వారు స్పష్టంగా పరిశీలించారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సక్రమంగా అంగన్వాడీ సేవలు అందిస్తున్నారా అంటూ వారు గర్భిణీ స్త్రీలను,పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణిత సమయం మేరకు అంగన్వాడీ కేంద్రం ను తెరచి ఉంచాలన్నారు. సక్రమంగా తమ విధులకు హాజరు కాక పోతే,పిల్లల తల్లి,తండ్రులు,ప్రజలనుంచి తమకు పిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవని సీడీపీఓ అంగన్వాడీ కార్యకర్త, ఆయాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



## అమరాపురం తహసీల్దార్ లక్ష్మీనరసింహం సుడిగాలి పర్యటన

– బాలురు బాలికల వసతి గృహాలు తనిఖీలు పోలింగ్ బూత్‌లు పరిశీలన



**అమరాపురం,జులై 25,మనంన్యూస్:** అమరాపురం మండలంలో శుక్రవారం తహసీల్దార్ లక్ష్మీ నరసింహం సుడిగాలి పర్యటన చేపట్టారు. మొదట మండలం లోని ప్రసిద్ధి గాంచిన శైవలి క్షేత్రమైన హేమావతిలోని బీసీ బాలుర వసతి గృహంను తనిఖీ చేసారు. ఈ సందర్బంగా వంట గది,స్టోర్ రూమ్,భోజనశాల లను అయన పరిశీలించారు. విద్యార్థుల మమేకమై మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా? వసతి గృహంలో ఏమైనా సమస్యలను ఎదుర్కొంటున్నారా? తదితర విషయాలు పట్ల ఆరా తీశారు. ఈ సందర్బంగా హాస్టల్ ఇంచార్జితో తహసీల్దార్ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని,క్రమ శిక్షణతో కూడిన విద్యనదించేందుకు తమ వంతు బాధ్యతగా విధులు సక్రమంగా నిర్వహించాల్సిందిగా పలు సూచనలు,సలహాలు నిచ్చారు. అక్కడి నుంచి పంచాయతీ కేంద్రమైన వలస చేరుకుని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో అయన మాట్లాడుతూ తల్లికి వందనం డబ్బులు పడ్డాయా? పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందాయ? విద్య కిట్లు పంపిణి చేసారా అంటూ అడిగి తెలుసు కున్నారు. అదే విదంగా మధ్యాహ్నం భోజన పథకం తనిఖీ చేసారు. విద్యార్థులకు ఏజెన్సిలు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. వంట గదిలో అన్నం,సాంబారు లను అయన స్వయానా రుచి చూసారు. అక్కడి నుంచి బీసీ బాలుర వసతి గృహం తనిఖీ చేసారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులతో అయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతిదీ ని సక్రమంగా అందిస్తు





న్నారా అంటూ అయన విద్యార్థులను అడిగి తీసుకున్నారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధించే దిశగా విద్య పై శ్రద్ధ పెట్టాలన్నారు. వసతి గృహం పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా పెట్టుకోవాలని అయన వసతి గృహం ఇంచార్జి, సిబ్బందికి సూచించారు. అక్కడి నుంచి అమరాపురం బీసీ బాలికలు,బాలురు వసతి గృహాలను సందర్శించి తనిఖీ చేసారు. వసతి గృహం పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకుని విద్యార్థుల ఆరోగ్యం,విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందిగా హాస్టల్ వార్డెన్ కు పలు సూచనలు,సలహాలు నిచ్చారు. హేమావతి లోని 35,36 పోలింగ్ స్టేషన్లు,వలసలోని 1,2 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ లక్ష్మీ నరసింహ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ లు పరిశీలించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి వడ్డే నరేష్ బాబు ,విఆర్ఓ సత్యవ్రత,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కేంద్ర అధ్యయన కమిటీ బృందం

– ప్రజలు లబ్దిదారుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న అధికారుల బృందం



**అమరాపురం, జులై 25, మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న గ్రామైక్య సంఘం భవనంలో శుక్రవారం కేంద్ర అధ్యయన కమిటీ బృందం అధికారి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వాగేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంనకు సత్యసాయి జిల్లా డిడబ్ల్యూఎంఏ పిడి విజయ ప్రసాద్, ఉపాధి హామీ పథకం ఏపీడి శివానంద్ నాయక్, ఎంపీడీవో డి. రామారావు, వెలుగు ఎసి ఎస్ఆర్ నాగరాజు, ఏపీఓ శివన్న, హౌసింగ్ ఏఈ త్రిశూల్, ఏపీఎం ముత్యాలప్ప, ఐసిడిఎస్ అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి అధ్యయన కమిటీ బృందం అధికారి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం, పింఛన్ల పంపిణీ, మహిళా సంఘాల పనితీరు గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పథకాల పురోగతిని పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువుల ప్రభుత్వం అందించే పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన తెల్లవారుజామునే తమ ఇంటికి వచ్చి అధికారులు పింఛన్లు అందజేస్తున్నట్లు లబ్ధిదారులు తెలియజేశారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్, ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పని పూర్తి చేసిన కూలీలతో అయన వారి సాదక బాధకాలనను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రస్తుతం కూలీ పనులు చేస్తున్న సోమశేఖర్, మంగళమ్మ ,మంజునాథ్ తదితర కూలీలతో ఉపాధి హామీ పథకం ఏ విధంగా తోడ్పడు తుందన్న వాటిపై ఆరా తీశారు. ప్రతినిత్యం కులికి ఎంత వేతనం పడుతుంది అనే విషయంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చేసిన పనులకు సక్రమంగా బిల్లులు వచ్చే విధంగా చూడాలని, పని దినాలను 150 రోజులకు పెంచాలని పని ముట్లు అందే విధంగా చూడాలని వారు కోరారు. మంగళమ్మ అనే మహిళా కూలి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా తమ పిల్లలను చదివిస్తున్నానని, తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని అయితే చేసిన పనులకు కూలీ డబ్బులు సక్రమంగా వచ్చే విధంగా చూడా లని ఆమె కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల లబ్ధిదారులతోపాటు మహిళా





సంఘాల సభ్యులతో కూడా ప్రత్యేక సమావేశమైనారు. మహిళా సంఘాల పనితీరు ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ ఇతర కార్యక్రమాలపై వెలుగు అధికారులతో పాటు మహిళా సంఘాల సభ్యులతో చర్చించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ పర్యవేక్షణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద నిర్మించిన ఇండ్లను, గ్రామ సడక్ యోజన కింద ఏర్పాటు చేసిన సిసి రోడ్లను బంగారు పాళ్యం పుల్లికుంట గ్రామాల్లో పరిశీలించారు. సిసి రోడ్లు వేసి ఏడాది గడిచిన కూడా బిల్లులు అందించడంలో ప్రభుత్వాలు తక్షణం బిల్లులు మంజూరు చేయాలని గుత్తేదారులు కోరారు. అదేవిధంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ముత్యాలు,సీసీలు, ఉపాధి హామీ పథకం ఎఇ జగదీశ్,బి ఎఫ్ టి హనుమంతరాయప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు హేంద్రి, సుకుర్ ఈరన్న ,పీల్డ్ అసిస్టెంట్ రవి, చంద్రశేఖర్,ముదిరాజు,గిరీష్, ఓంకార్, మంజునాథ్,వెంకటేశ్,ఎర్రగుంటప్ప,మండల సమైక్య, గ్రామాఖ్య సంఘాల సభ్యులు,మహిళలు, కూలీలు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిజాయితీ చాటిన ఆర్టీసీ కండక్టర్ గురు మోహన్

**కదిరి జులై 25 మనంన్యూస్ :** కండక్టర్ నిజాయితీ అంటే ప్రజా రవాణాలో పనిచేసే కండక్టర్ తమ విధి నిర్వహణలో నిజాయితీగా, నిస్వార్థంగా వ్యవహరించడం. వారు ప్రయాణికులు మర్చిపోయిన విలువైన వస్తువులను, నగదును తిరిగి అప్పగించి తమ నిజాయితీని చాటుకుంటారు. ఇలాంటి నిజాయితీగల కండక్టర్... కదిరి – పులివెందుల సర్వీసులో బళ్లారికి చెందిన శివ అనే బొరుగులు అమ్ముకునే వ్యక్తి తన విలువైన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కనుక్కున్న కండక్టర్ గురు మోహన్ స్వాధీనం చేసుకొని కదిరి బస్టాండ్లో కంట్రోలర్ జి.ఈశ్వరయ్య సమక్షంలో సెల్ ఫోను బొరుగులు శివ కు అందజేసారు. ఈ సందర్బంగా కండక్టర్ గురు మోహన్ నిజాయితీకి అందరూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కండక్టర్ గురు మోహన్ కు బొరుగులు శివ కృతజ్ఞతలు తెలిపారు.



# చంద్రబాబుకు మోసపూరిత హామీలు ఇవ్వడం కొత్త కాదు



మండల వైకాపా కన్వీనర్ రవికుమార్ రెడ్డి

**నల్లచెరువు జులై 25 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మోసపూరిత హామీలు ఇవ్వడం కొత్త కాదని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని బాలేపల్లి తండా గ్రామంలో కదిరి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త బిఎస్ బబుల్ అహ్మద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సోనాలమ్మ,ఎంపీటీసీ మాధవి లత తదితర నాయకులు గ్రామంలోని ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు నయవంచన గురించి వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు మోసపూరిత హామీలు ఇవ్వడం కొత్త కాదన్నారు ఆయనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ప్రస్తుతం ఎంతో బాధపడుతున్నార న్నారు.గతంలో ఎన్నోసార్లు ప్రజలను మోసం చేసిన ఘనత కేవలం చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేలా చూడాలన్నారు ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు కావస్తున్న ఎక్కడా అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు.అమలు కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో తాండ సర్పంచ్ సోనాలమ్మ భర్త హైటెక్ రమణ నాయక్,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద్ రెడ్డి,ఎంపిటిసి రమణారెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు ఆదిమూర్తి, గోవింద రెడ్డి,సీనియర్ నాయకులు పొరెడ్డి వెంకటరెడ్డి,వైస్ కన్వీనర్లు సోమిరెడ్డి,రఫీ,మండల జనరల్ సెక్రటరీ లు సలీం,లక్ష్మీపతి,కృష్ణ నాయక్,సెక్రటరీ కృష్ణమూర్తి,ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కన్వీనర్ ఖాదర్ వలి,ఎస్టీ సెల్ కాంగ్రెస్ కన్వీనర్ హైటెక్ రమణ,నానే నాయక్, రాము నాయక్,గోపాల్ నాయక్,సూరినారాయణ నాయక్,వస్పత్ నాయక్,మున సామి,రమేష్ నాయక్,బాలకృష్ణ నాయక్,మహేంద్ర నాయక్, శశికుమార్ నాయక్,ప్రవీణ్ నాయక్,జగన్ నాయక్,వినోద్ నాయక్,బాలాజీ నాయక్,రాజు నాయక్, తాజుద్దీన్,రియాజ్, ఇస్మాయిల్,నల్లచెరువు గ్రామ కన్వీనర్ జేసిబి సూర్య శేఖర్ రెడ్డి, కొత్తపల్లి గ్రామ కన్వీనర్ వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాసులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# బాబు పాలనలో మోసం గ్యారెంటీ

– పేదలు నివసించే ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసిన ఘనత వైసీపీదే – నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం. జులై 25 మనం న్యూస్ ప్రతినిధి :**

చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీయని నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని 5,10 వ డివిజన్ ల పరిధిలో శుక్రవారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ప్రతి మహిళకు నెలకు రు.1500 చొప్పున ఇస్తామని ఎన్నికలకు ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గమనించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో వైసీపీ హయాంలో నగరంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా పేదలు నివసించే కాలనీల అభివృద్ధికి తాము పెద్దపీట వేశామన్నారు. 5 వ డివిజన్ పరిధిలో రూ.2.21 కోట్లు,10వ డివిజన్ పరిధిలో రూ,1.5 కోట్లు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. యంత్రాలు వెళ్లలేని చిన్న చిన్న వీధులలో సైతం మెటీరియల్ తీసుకువెళ్లి సిమెంట్ రోడ్డు, డ్రైనేజీలు వేసిన ఘనత అప్పట్లో వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గంపెడు మట్టి కూడా వేయలేదన్నారు.ఆయన పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారని, వీధులలో తిరిగితే వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కనపడుతుందన్నారు. తాము కాలనీలకు వెళ్తే ఒక వృద్ధుడు వచ్చి ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో కనిపించారని ఇప్పటి వరకు తమ కాలనీ వైపు తిరిగి చూడలేదని చెప్పడం జరిగిందన్నారు.తమ సమస్యలు ఏమిటో కూడా తెలుసుకున్న పాపాన పోలేదని, ఆ వ్యక్తి తన వద్దకు వచ్చి చెపుతున్నాడన్నారు. కూటమి పాలనలో ప్రజాప్రతినిధుల తీరు ఈ విధంగా ఉందని మేయర్ వసీం పేర్కొన్నారు. హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం



విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలినకూటమి ప్రభుత్వ పాలనను నిలదీయడానికి ప్రజలు సిద్ధమవుతున్నారని వారికి తమ వైసిపి అండగా ఉంటుందన్నారు.కాగా వివిధ ప్రాంతాలలోజరిగినకార్యక్రమాలలో కార్పొరేటర్లు జయలలిత, సుమతి,దేవి,లక్ష్మీదేవి, అనిల్ కుమార్ రెడ్డి, సాకే చంద్ర, శ్రీనివాసులు,వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి,చింతా సోమశేఖర్ రెడ్డి, రిజ్వాన్,అమర్నాథ్ రెడ్డి,శివశంకరయ్య, తిరుపాల్ రెడ్డి,తానిషా,రాధాకృష్ణ,పవన్,కాకర్ల శీనా, ఇమ్రాన్,దాదాఖలందర్,ఉదయ్ కుమార్, రాధా యాదవ్, రాజ కుల్లాయప్ప, అశోక్,శ్రీకాంత్ రెడ్డి,ఫక్రుద్దీన్, వినయ్,లాలూ,సంజీవరెడ్డి, వెంకట రామిరెడ్డి, తరుణ్,ముత్యాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పాలపాటి దిన్నె శ్రావణమాస ఉత్సవాలు

డ్రోన్ కెమెరా పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణం – ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి శివ నారాయణస్వామి



**నల్లచెరువు జులై 25 మనం న్యూస్ :** మండల పరిధిలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దిన్నే ఆంజనేయస్వామి శ్రావణమాస ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా భక్తులు ఎటువంటి అసౌకర్యాలకు గురి కాకుండా డి.ఎస్.పి శివ నారాయణ స్వామి ,గ్రామీణ సిఐ నాగేంద్ర,ఎస్సై మక్బూల్ భాషాలు శుక్రవారం ఆలయ ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయంలో క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు స్వామి వారి దర్శనమివ్వాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు వన్ వే లో కాకుండా దర్శనానికి వచ్చే వాహనదారులు పాత స్టేషన్ రోడ్డు నుండి రావాలని సూచించారు.దర్శనం అనంతరం వెళ్లే వాహనదారులు దేవరింటిపల్లి మీదగా 42 నెంబర్ జాతీయ రహదారిపైకి చేరుకోవాలని తెలిపారు.వాహనాల రద్దీకి అంతరాయం కలగకుండా వాహనదారులు ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తులు తమ వెంట విలువైన వస్తువులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.ఆకతాయిలను ఆగడాలను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా ఈ సంవత్సరం ఆలయం చుట్టూ డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆలయంలో భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరిగిన ప్రథమ చికిత్స కొరకు ప్రభుత్వ వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆలయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా భక్తులందరూ స్వామివారి దర్శనం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పట్టణ సిఐ నాగేంద్ర, ఎస్సై మక్బూల్ బాషా,ఆలయ ఈవో మురళీకృష్ణ, అర్చకులు దాస్,తదితరులు పాల్గొన్నారు



# ఎస్పీకి అభినందనలు తెలిపిన ఎస్సైలు




**పుట్టపర్తి జూలై 25 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో పదోన్నత పొందిన 10 మంది ఎస్ఐలు శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ను మర్యాదపూర్వకంగా కలిశారు. 1990 బ్యాచ్ కి చెందిన వీరు శ్రీ సత్యసాయి జిల్లాలో ఏఎస్ఐలుగా విధులు నిర్వహించారు. వీరందరికీ త్వరగా ప్రమోషన్లు వచ్చే విధంగా ప్రత్యేక చొరవ చూపడం వల్ల ఒకేసారి పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా పోలీసు అధికారుల రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్ , ఏఎస్ఐ షౌకత్ అలీతో కలిసి పదోన్నత పొందిన ఎస్ఐలు ,ఎస్పీ చాంబర్లో జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసికృతజ్ఞతలుతెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా వ్యవహరించాలని, పోలీసులు ప్రజల పట్ల, గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని, సూచించారు.

# పాలచర్లలో ఉపాధ్యాయులకు సన్మానం



**రాప్తాడు, జూలై 25, మనంన్యూస్:** రాప్తాడు మండలం పాలచర్ల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన రాధ, హరికృష్ణ, గాయత్రి, ప్రమీల,గాయత్రిఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు కృషితోనే విద్యార్థులు నాణ్యమైన విద్యను నేర్చుకుంటున్నార న్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ పాలచర్ల ముత్యాలప్ప, రామ్మోహన్ రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పవన్, రాము, గోవిందు,పాల్గొన్నారు.

# సుపరిపాలనతోనే రెట్టింపు అభివృద్ధి



**రాప్తాడు, జూలై 25,మనంన్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో సుపరిపాలనతోనే రెట్టింపు అభివృద్ధి సాధ్యమవుతోందని రాప్తాడు క్లస్టర్ ఇంచార్జ్ భోగినేపల్లి సి. రాము తెలిపారు. శుక్రవారం రాప్తాడులో క్లస్టర్ ఇంచార్జ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రాప్తాడు మండలంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో విజయ వంతంగా వంద శాతం పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

# రాగి పంట సాగుపై అవగాహన సదస్సు

**సోమందేపల్లి టౌన్ జూలై 25 మనంన్యూస్ :** మండలం లోనిగుడిపల్లి గ్రామంలోమండల వ్యవసాయ అధికారి విజయభారతి రాగి పంట సాగు గురించిఅవగాహనసదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. రాగి పంట విస్తీర్ణం, సాగులోమెలకువలు,వాటిప్రాముఖ్యత గురించి వివరించడం జరిగినది. అలాగే రాగి పంటకు ప్రభుత్వం మద్దతు ధర కూడా ప్రకటిస్తుంది కాబట్టి రైతులు ముందుకు వచ్చి రాగి పంటను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని మంచి దిగుబడులు సాధించాలని తెలియజేశారు. భూసార పరీక్షలు వాటి అనుకూలంగా ఎరువులు ఎలా వాడాలో రైతులకు సూచించారు. ఖరీఫ్లో సాగు చేసినవేరుసెనగ మొక్కజొన్న పంటలో వచ్చు తెగుళ్లు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు రావు,రంగప్ప , ఎస్ఆర్వెంకటప్ప,గ్రామరైతులుఏఈఓ అలేఖ్య రమణ పాల్గొనడం జరిగింది.



# ఎంజిఎం క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**హిందూపురం జూలై 25 (మనం న్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో స్థానిక ఎంజిఎం క్రీడా మైదానంలో ఎం.హెచ్ జబీఉల్లా ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ ను మునిసిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ ఆడటంలో జయాపజయాలు సాధారణమైన విషయమని, క్రికెట్ గేమ్ స్పిరిట్ తో ఆడాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, అన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**హిందూపురం జూలై 25 (మనంన్యూస్) :** ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పోలీస్ ఉన్నతాధికారుల సూచనల ప్రకారం గురువారం రాత్రి హిందూపురం రూరల్ సీఐ కె. జనార్దన్ ఆధ్వర్యంలో హిందూపురం నియోజక వర్గం పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని సిఐ జనార్దన్ పేర్కొన్నారు.అందులో భాగంగా లేపాక్షి యస్.ఐ మరియు పోలీస్ సిబ్బంది సంయుక్తంగా లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లూరు గ్రామంలో రాత్రిబసచేసారు.పోలీసులసందర్శన సమయంలో ప్రజలతో సంభాషించామని జనార్దన్ తెలిపారు. ప్రజల ఫిర్యాదులను విన్నామని మరియు ఆ ప్రాంతంలోని శాంతిభద్రతల సమస్యలపై వారికి వివరించామని పేర్కొన్నారు.ఆస్తి నేరాలు,రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రత, మహిళలపై నేరాలు, ఆత్మహత్య ధోరణులుపిల్లలరక్షణ గురించి కూడా అవగాహన పెంచామని వెల్లడించారు. అదనంగా మెరుగైన భద్రత కోసం సీసీటివి కెమెరాలను ఏర్పాటు చేయమని గ్రామస్తులను ప్రోత్సహించామని రూరల్ సీఐ కె జనార్ధన్ తెలిపారు.

## బీసీ హాస్టల్ తనిఖీ చేసిన తహశీల్దార్ దేవేందర్ నాయక్

**నంబులపూలకుంట జూలై 25 మనంన్యూస్ :** మండల పరిధి తిమ్మమ్మ మర్రిమానుఉండే బీసీ హాస్టల్ తాహశీల్దార్ దేవేందర్ నాయక్ తనిఖీ చేయడం జరిగింది. హాస్టల్లో నిల్వ ఉండే నిత్యావసర సరుకులు, విద్యార్థుల హాజరపటిక, హాస్టల చుట్టూ పరిసర పరిశుభ్రత, పరిశీలించడం జరిగింది. అలాగే హాస్టల్లో కిటికీలు లేకపోవడంతో హాస్టల్ వార్డెన్ పెద్దన్న అడిగి తెలుసుకోవడం జరిగిందిఇప్పుడున్నసీజన్‌కొండప్రాంతాల నుంచి ఈదగాలులతో విద్యార్థులకు అసౌకర్యంగాఉంటుందికావునప్రత్యామ్నాయ మార్గం ద్వారా అయినా కిటికీలు ఏర్పాటుచేయాలని తెలపడం జరిగింది. అలాగే విద్యార్థులకి విద్య విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని హాస్టల్ వార్డెన్ కు తెలపడం జరిగింది.



## పంచాయతీల్లో ఎస్ఎస్ జీ కేంద్రబృందం పర్యటన



**చిలమత్తూరు, జులై 25, మనంన్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2025 సంబంధించిన కేంద్ర బృందం మండల పరిధిలోని మొరసలపల్లి, శెట్టిపల్లి గ్రామ పంచాయతీల్లో పర్యటించింది. కేంద్ర బృంద సభ్యులు లక్ష్మీనారాయణ, రామచంద్ర, స్థానిక అధికారులతో కలిసి శుక్రవారం ఆయా గ్రామాల పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామపంచాయతీలోని ఎంపీపీ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, మసీదు, గ్రామసచివాలయాలు, చెత్త సంపద కేంద్రాలు, నిర్మాణంలో ఉన్న గృహాలును, మురుగుదొడ్లను పరిశీలించారు. నీటి వసతి, పరిసరాలు పరిశుభ్రతను, మురుగు నీటి సౌకర్యాలను ప్రత్యక్షంగా చూశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణమూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ గంగరత్నమ్మ, చైతన్య కుమార్ రెడ్డి ,ఆయా గ్రామ సర్పంచ్ లు , ఎమ్ఆర్ సి సుధాకర్, పంచాయతీ సెక్రెటరీ సి.భాస్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు



## బండ్లపల్లి క్లస్టర్‌లోని పాఠశాలలను అకస్మిక తనిఖీ

– రెవిన్యూ డివిజనల్ అధికారి సువర్ణ



**కొత్తచెరువు జూలై 25 మనంన్యూస్ :** శుక్రవారం కొత్తచెరువు మండలము, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బండ్లపల్లి క్లస్టర్ పరిధిలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, యర్రపల్లి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బండ్లపల్లి పాఠశాలలను శుక్రవారం మండల తహసీల్దార్ మరియు మండల విద్యాశాఖాధికారి లతో కలిసి పుట్టపర్తి రెవిన్యూ డివిజన్ అధికారి సువర్ణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. యర్రపల్లి గ్రామములోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఉదయము 9.00 గంటలకు సందర్శించి, పాఠశాల అసెంబ్లీకి హాజరయ్యారు. పాఠశాల అసెంబ్లీ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. తరువాత విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, రాగి జావా, చిక్కీలు గురించి మరియు సర్వేపల్లి రాధాకృష్ణ న్ విద్యా మిత్ర విద్యార్థి మిత్ర కిట్ల వినియోగం గురించి విద్యార్థుల ద్వారా అరా తీశారు. తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బండ్లపల్లిని ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. 3వ తరగతి నుండి 10 వ తరగతివరకు ప్రతి తరగతిని సందర్శించి విద్యార్థుల విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడంజరిగింది.విద్యార్థులలోఅభ్యాససామర్థ్యాలసాధనకు సంబంధించి ఉపాధ్యాయులకు సూచనలు జారీ చేశారు. పాఠశాల గ్రంథాలయాన్ని సందర్శించి, గ్రంథాలయములో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులు గ్రంథాలయములోని పుస్తకాలు వినియోగించుకునేలా చూడాలని, విద్యార్థులలో పుస్తకపఠనముపట్లఆసక్తినెలకొనేలాచూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భనలో మండల తహసిల్దారు, మండల విద్యాశాఖాధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి వసుంధరాదేవి భూమిపూజ



**చిలమత్తూరు, జులై 25, మనం న్యూస్:** ఎన్నో ఏళ్ల నుంచి రోడ్డు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న తమ్మినాయనపల్లి గ్రామస్థుల కల ఎట్టకేలకు తీరబోతోంది. మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయితీ తమ్మినాయనపల్లి గ్రామస్తులకు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ఇన్నాళ్లూ నానా అవస్థలు పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషి ఫలితంగా రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద దాదాపు కోటి రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం ప్రారంభమైంది. నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన బాలకృష్ణ సతీమణి వసుంధరా దేవి చేతుల మీదగా భూమి పూజా కార్యక్రమం శుక్రవారం జరిగింది. దేమకేతేపల్లి నుంచి తమ్మినాయనపల్లి వరకు సీసీ రోడ్డు నిర్మించనున్నారు. ఇంతకుముందే ఈ రోడ్డు నిర్మాణానికి అనేక సార్లు ప్రయత్నించారు. అయితే అనేక కారణాలతో ఈ ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇప్పుడైనా ఈ రోడ్డు నిర్మాణం సకాలంలో పూర్తి చేస్తారో లేదోనని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, సురేంద్రబాబు,వీరయ్య,మండలకన్వీనర్ శ్రీనివాసులు,కోఆర్డినేటర్‌రంగారెడ్డి,ఇతర టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రుద్రంపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు

- గ్రామస్తుల సమాచారంతో తవ్వకాలు జరుపుతున్న ముఠాను పట్టుకొన్న పోలీసులు
- ఈ ఘటనలో 14 మంది వ్యక్తులు, ఒక జెసిబి ,రెండు కార్లు పోలీసులు స్వాధీనం



**కుందుర్పి, జూలై 25,మనం న్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎనుముల దొడ్డి గ్రామపంచాయతీలో పరిధిలోని రుద్రంపల్లి గ్రామంలో బిసలప్ప ఆలయ ప్రాంగణం సమీపంలో గురువారం రాత్రి రెండు గంటల సమయంలో గుర్తుతెలియని 20 మంది వ్యక్తులు గుప్తనిధుల కోసం జెసిబి యంత్రం సహాయంతో తవ్వకాలు జరుపుతున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే ఆ గ్రామస్తులు ఈ ఘటన పై పోలీసులకు చరవాణి ద్వారా సమాచారం చేరవేశా రు, అని సమాచారం తెలిసింది. హుటా హుటేనా పోలీసులుసంఘటనస్థలాన్నిసందర్శించి పరిశీలించి, ఈ ఘటనలో 14 మంది వ్యక్తులు, ఒక జెసిబివాహనం,రెండుకార్లును పోలీసు అదుపులోకి తీసుకొని కళ్యాణదుర్గం స్టేషన్ కు తరలించినట్లు స్థానికుల సమాచారం, ఈ ఘటనలో మిగిలిన ఆరు మంది పరారైనట్టు సమాచారం తెలిసింది. ఈ ఘటనలో రుద్రంపల్లి, అనంతపురం, కేరళకు, ఎస్ మల్లాపురం, కు చెందిన ప్రాంతాలు వారు ఉన్నట్టు ఆ గ్రామస్తులు తెలియజేశారు. ఈ ఘటన పైగ్రామ ప్రజలును క్షేత్రస్థాయిలో విచారించుకోగా ఈ ఘటన జరిగిన విషయం వాస్తవం తెలియజేశారు. ఈఘటన పైన మరింత పూర్తి సమాచారం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## వైభవంగా పుర వీధుల్లో శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం

**హిందూపురం జూలై 25 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి సేవ సమితి హిందూపురం వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహినిరథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్‌డి.ఈరమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ రథోత్సవం కంచి కామాక్షి కళ్యాణ మండపంనుండిప్రారంభమైపురవీధులగుండా,సాయిసదన్‌వరకు కొనసాగింది.



# మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తాం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు






**కళ్యాణదుర్గం జులై 25 మనంన్యూస్** :ప్రజలకు ఏమి చేయని కొంతమంది వైసీపీ బ్యాచ్ నాయకుల అనవసరపు మాటలు వింటుంటే మనసుకు కాస్త బాధ అనిపిస్తుంది. షాదిమహల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీనాయకులు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం పట్టణంలో ఉన్న ముస్లిం షాదిమహల్ కు తన సొంత నిధులతో మారమ్మత్తు పనులు చేసిన తీరును స్థానిక టీడీపీ నాయకులు, ముస్లిం సోదరులతో కలసి ఎమ్మెల్యే అమిలినేనిసురేంద్రబాబు ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిలు పరిశీలించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిన సమయంలో ముస్లిం సోదరులు ఇక్కడికి ఆహ్వానించగా షాది మహల్ ఉన్న తీరునుచూసిఆశ్చర్యపోయానని అంత అద్వాన్న స్థితిలో ఉందని అప్పుడు వారు మరమ్మత్తులు చేయిస్తే సామాన్య కుటుంబాలు ఇక్కడ వివాహాలు, ఇతర శుభ కార్యక్రమాలునిర్వహించేందుకువీలుంటుందనికోరగా ఆరోజే మాట ఇచ్చానని చెప్పిన విధంగానే 10 లక్షల రూపాయలు స్వంత నిధులు అందించి మహల్ పైకప్పు వంటశాల పూర్తయ్యాయని మరి కొంచెం అభివృద్ధి చేయాల్సి ఉంది

# ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



**చిలమత్తూరు, జులై 25, మనంన్యూస్:** ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలోతీవ్రంగాగాయపడిబెంగుళూరుఅస్పత్రిలోచికిత్సపొందుతున్న బాధితునికి చిలమత్తూరుకు చెందిన నరేంద్ర మిత్ర బృందం ఆర్థిక సహాయం చేసి ఆదుకోంది. చిలమత్తూరుకు చెందిన నిఖిల్ అనే వ్యక్తికి ఐదు రోజుల క్రితం కొడికొండ చెక్ పోస్టు వద్ద యాక్సిడెంట్ జరిగింది. నిఖిల్ తీవ్రంగా గాయ పడడంతోకుటుంబసభ్యులు బెంగుళూరులో ఆస్పత్రికి చేర్చారు. అస్పత్రి ఖర్చు 18 లక్షల వరకు అయ్యింది. అయితే నిఖిల్ ది పేద కుటుంబం. తండ్రి లేడు. తల్లి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. దీంతో చలించిపోయిన వాల్మీకినరేంద్రమిత్రులుకలిసి1లక్ష20వేలరూపాయల నగదును నిఖిల్ అక్కకు అందజేశారు. మరికొంతమంది స్పందించి సహాయం చేయాలని కోరారు.

# ఎస్ఐగా చిన్నబాలాజికి పదోన్నతి



**రొళ్ల,జులై 25,మనంన్యూస్:** రొళ్ల పోలీస్ స్టేషన్ లో ప్రస్తుతం ఎ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బి.చిన్నబాలజికి ఎస్ఐగా పదోన్నతి లభించిందని రొళ్ల ఎస్ఐ వీరాంజనేయ తెలిపారు.పదోన్నతి పొందిన బాలాజీ అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.15 రోజుల్లో ఎస్పీ కార్యాలయంలోరిపోర్ట్చేసుకోవలని కర్నూల్ రేంజ్డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ (ఐపీఎస్) ఉత్తర్వులు జారిచేసారు.ఎస్ ఐ గా పదోన్నతి పొందిన ఎస్ఐ చిన్న బాలాజీకి స్థానిక ఎస్ఐ వీరంజనేయులు తో పాటు,పోలీస్సిబ్బంది,హెూంగార్డులు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# హంద్రీనీవా గురించి మాట్లాడే హక్కు జగన్ రెడ్డికి లేదు

- టీడీపీ హయాంలో రూ.11,535 కోట్ల ఖర్చు చేశారన్న పరిటాల సునీత
- శివపురంలో సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత
- నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు ఇవ్వాలన్నదే మా లక్ష్యం
- రానున్న నాలుగేళ్లలో రాప్తాడు అభివృద్ధి చూస్తారన్న సునీత






**అనంతపురం జూలై 25 మనం న్యూస్ :** హంద్రీనీవాతో పాటు రాయలసీమలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం కె.ఎన్.పాళ్యం పంచాయతీ శివపురం గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇప్పటి వరకు ఎంత అభివృద్ధి చేశాం.. ఎన్ని సంక్షేమ పథకాలు అందించామన్న వివరాలతో ఇంటింటికీ వెళ్లారు. ప్రతి ఇంటి వద్ద సాదరంగా స్వాగతం పలుకుతూ.. తమకు పథకాలు అందాయన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించారు. అలాగే కనగానపల్లి మండలంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి గురించి ఎమ్మెల్యే సునీత వివరించారు. ఇంకా రానున్న నాలుగేళ్లలో ఏం చేస్తామన్నది చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి ఏడాదిలోనే అన్ని హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఇది అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి మరో 20రోజుల్లోపు అమలవుతాయన్నారు. రైతులకు అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఖరీఫ్ సీజన్ లోనే వారి ఖాతాల్లో డబ్బు వేస్తున్నట్టు చెప్పారు. తల్లికి వందనం ఇంకా కొందరికి అందలేదని చెబుతున్నారని.. వారందరి వివరాలు ఇప్పటికే ప్రభుత్వం తీసుకుందని.. వారికి కూడా త్వరలోనే డబ్బు జమ అవుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నుంచి జిల్లాకు ఇప్పటికే నీరు చేరిందని.. గతం కన్నా ఎక్కువగా ఈ ఏడాది రాప్తాడు నియోజకవర్గానికి నీరు తీసుకునే అవకాశం ఉందన్నారు. అయితే వైసీపీ నాయకులు మాత్రం హంద్రీనీవా విషయంలో ఈ ప్రభుత్వాన్ని విమర్శిం చడం సిగ్గుచేటన్నారు. అసలు హంద్రీనీవా ప్రాజెక్టు ఎక్కువ భాగం టీడీపీ అధికారంలో ఉండగానే జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఫేజ్-1, ఫేజ్-2కు కలిపి రూ.13,635 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చారన్నారు. రూ.11,535 కోట్ల వరకు టీడీపీ ప్రభుత్వంలోనే హంద్రీనీవాకు ఖర్చు చేశారన్నారు. 2014-19లో హంద్రీ నీవా ప్రాజెక్టుకు రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేశారన్నారు. కాలువ విస్తీర్ణాన్ని 10 మీటర్ల నుంచి 16. 5 మీటర్ల వెడల్పు చేసి.. 40 టీఎంసీల నీరు తరలించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. 2019-24లో జగన్ రెడ్డి 5 ఏళ్లల్లో రూ.515.78 కోట్లు మాత్రమే హంద్రీనీవాకు ఖర్చు చేశారన్నారు. రాయలసీమ బిడ్డని అని చెప్పుకొని సీమకే అన్యాయం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిలోనే హంద్రీనీవా ఫేజ్1, ఫేజ్ 2కి రూ.3873 కోట్లు ఖర్చు చేశామన్నారు. కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు నీటి సామర్థ్యం పెరిగిందన్నారు. దీని ద్వారా వీలైనంత ఎక్కువ నీరు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈసారి కచ్చితంగా రాప్తాడు నియోజవర్గంలో అన్ని చెరువులకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# చదువుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించిన టీచర్లు..

స్కూల్ నుండి పారిపోయిన విద్యార్థులు ▪ తిరుమలలో పిల్లల ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించిన త్రీటౌన్ పోలీసులు

**అనంతపురం జులై 25 మనంన్యూస్ప్రతినిధి :** చదువుకోకుంటే చర్యలు తప్పవని టీచర్లు హెచ్చరించడంతో భయపడి స్కూల్ నుండి నలుగురు విద్యార్థులు పారిపోయిన సంఘటన అనంతపురంలో జరిగింది. నగరంలోని పొట్టి శ్రీరాములు మునిసిపల్ పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థులు నలుగురు గురువారం తాము పాఠశాలకు వెళ్తున్నామని ఇళ్లలో చెప్పి వెళ్లకుండా అదృశ్యం కావడం జరిగింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కూడేరు, నార్పల, గార్లదిన్నె, గోరంట్ల మండలాలకు చెందిన ఈ నలుగురు విద్యార్థులు స్థానిక ఒకటో రోడ్డులోని పొట్టిశ్రీరాములు పాఠశా



లలో 8, 9, 10 తరగతులు చదువుతూ మూడవ రోడ్డులోని బి.సి హాస్టల్లో ఉంటున్నారు.బాగా చదువుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటామని స్కూలు టీచర్లు హెచ్చరించడంతో భయపడిన నలుగురు విద్యార్థులు ఏకమై గురువారం సాయంత్రం చెప్పాపెట్టకుండా స్కూలు నుండీ వెళ్లి పోయారు. హాస్టల్ కు వెళ్ళలేదు, తమతమ ఇళ్లకూ చేరలేదు. విద్యార్థుల తల్లిదండ్రుల పిర్యాదు మేరకు నలుగురు పిల్లల మిస్సింగ్ పై అనం తపురం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కావడంజరిగింది.త్రీ టౌన్ సీఐ శాంతిలాల్ రెండు ప్రత్యేక బృందాలను పంపి బెంగుళూరు, తిరుపతి నగరాలలోగాలింపుచర్యలుచేపట్టడం జరిగింది. టెక్నాలజీ సహా యంతో పారిపోయిన విద్యార్థులు తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసుల సహకారంతో శుక్రవారం నలుగురు విద్యార్థులను మూడవపట్టణపోలీసులుపట్టుకున్నారు. అనంతపురంతీసుకువచ్చివారితల్లిదండ్రులకు అప్పగించారు.

# ఎన్నికల హామీలను తుంగలోకి తొక్కుతున్న కూటమి ప్రభుత్వం

కార్యక్రమంలో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు

**తనకళ్ళు,జులై 25 (మనం న్యూస్):** బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ ముండ్ల వారి పల్లి పంచాయతీలోని దందువారిపల్లి గ్రామంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ పర్య వేక్షణలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కన్వీనర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరియు సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు చేరాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు స్పందిస్తూ ఏడాది పాలనలో ఒక్కటంటే ఒక్కటి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు .సుమారు 35 లక్షలు మందికి అమ్మఒడి ( తల్లికి వందనం) పథకం అందలేదు అని అన్నారు. ఆడవాళ్ళకి ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్లు,మహిళలకి 1500 రూపా



యలు అందలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో తనకల్లు మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి,సర్పంచ్రామచంద్రారెడ్డి,ఎంపీటీసీ వెంకట సుబ్బమ్మ, ఉప సర్పంచ్ నిర్మలమ్మ, కల్పన, సుమ ంతమ్మ,సోమశేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మహదేవ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పారేసు , రెడ్డప్ప రెడ్డి , వెంకటేష్, రమేష్ నాయక్, హరి నాయక్ తనకల్లు వైఎస్ఆర్సిపి నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, బాలిరెడ్డి,ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి ,శివ శంకర్ రెడ్డి,అబ్దుల్ రసూల్, కొండకమర్ల ముస్తఫా, రెడ్డి పీరా, హరినాథ్ రెడ్డి, రమణ ఎంపీటీసీ ,సూర్యనారా యణ, నరేంద్ర , దుగునే పల్లి భయ్యా రెడ్డి, విశ్వనాథరెడ్డి, తాహిర్, ఇక్బాల్ వైస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పావగడ శ్రీ శనీశ్వరస్వామికి శ్రావణమాసం ప్రత్యేక పూజలు ప్రారంభం

– నెల రోజులుగా జరిగే స్వామి వారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి – దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ నిర్వాహకులు





**మడకశిర,జులై 25,మనంన్యూస్:** నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉన్న కర్నాటకలోని తుమకూరు జిల్లా,నియోజక వర్గ కేంద్రమైన పావగడ శ్రీ శనీ శ్వర స్వామి వారి శ్రావణమాసం ఉత్సవాలు,ప్రత్యేక పూజలు ప్రారంభ మవుతాయని శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా నెల రోజులుగా నిర్వహించే స్వామి వారి ఉత్సవాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు మనం ప్రతినిధికి వివరించారు.నవగ్రహాలలో శనిదేవునికి ప్రత్యేక స్థానం ఉంది. శని భగవానుడు వారి వారి కర్మలను బట్టి ఫలితాలు ఇస్తుంటాడు. శనివారంరోజు నవగ్రహాలను ప్రదీక్షణలు చేస్తే ఏలినాటి శని దోషాలు తొలగి పోతాయని విశ్వాసం.అలాగే మన దేశంలో అనేక ప్రాచీన శని దేవాలయాలు ఉన్నాయి.ఇలాంటి ఆలయాలలో శనేశ్వరుడిని దర్శిస్తే జీవితం సుఖమయంగా సాగిపోందని నమ్మకం.ఈ కథనంలో ఆంధ్రప్రదేశ్,కర్నాటక సరి హద్దుల్లో అతి ప్రాచీన శని దేవాలయం విశేషాలు తెలుసుకుందాం.పావగడ శ్రీ శనిమహాత్ముని ఆలయం.ఆంధ్రప్రదేశ్,కర్నాటక సరిహద్దులోని పావగడలో వెలసిన శనిశ్వర ఆలయం ఎంతో ప్రసిద్ధిచెందినది.పావగడలో వెలసిన శ్రీ శనిమహాత్ముని దర్శనం కోసం ప్రతి రోజు ఎంతో మంది భక్తులు తరలి వాస్తు ఉంటారు.ఈ ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న వారికి ఏలినాటి శని ప్రభావం తొలగి పోతుందని,ఆగిపోయిన పనులు పూర్తి అవుతాయని,ప్రజల విశ్వాసం. ఆలయ చరిత్ర :పావగడను హెయసులు,మొఘలులు,మైసూరు రాజులు ఇలా ఎందరో పాలించారు.సుమారు 400 సంవత్సరాల క్రితం ఈ ఊరుకి పెద్ద కరువు సంబవించింది.ఆ కరువునుంచి గట్టేక్కే%శీ%దుకు ఆ ఊరి ప్రజలంతా కలిసి సమీపాన అరణ్యంలో ఉన్న సిద్దులు,మునులు వద్దకు వెళ్లి ప్రజలు తమ గోడును చెప్పుకున్నారు.అప్పుడు ఆ మునులు ఒక నల్ల రాతిని తీసుకుని శీతలాంభదేవి మహాభీజాక్షర మం త్రాన్ని రాసారు.అందులో అమ్మవారిని అవాహనం చేసి భూమిపై ప్రతిష్టించారు.తీరిన కరువు : భూమిని కాపాడే ఆ తల్లి చల్లని చూపుల ఫలితంగా ఆ ఊర్లో బాగా వర్షాలు కురిసి కరువు కాటకాలనుంచి ప్రజలకు విముక్తి లభించింది.అప్పటి నుంచి ఇప్పటివరకు చుట్టు పక్కల గ్రామాల్లో కరువువచ్చిన అమ్మవారి మంత్రాన్ని పూజించడం మొదలు పెట్టారు.అలాగే సమృద్ధిగా వర్షాలు కురువాలని వరుణ యాగాలు జరిపిస్తుంటారు.కొన్ని ఏళ్ల క్రితం అమ్మవారి విగ్రహం పక్కన శ్రీ శనేశ్వరుడు విగ్రాహాన్ని ప్రతిష్టించాలని కొంతమంది భక్తులు అనుకున్నారు.అదేపనిని ఆ చరణలోపెట్టి సపలి కృతమయ్యారు.ఈ స్వామిని ప్రతిష్టించాక అమ్మవారి దేవాలయం కాస్త శనీశ్వర స్వామి దేవాలయంగా ప్రసిద్ధి చెందినది. దేవత విగ్రహాలు: అన్ని దేవాలయాల వలే కాకుండా ఈ ఆలయం భిన్నంగా ఉంటుంది. అతి పెద్దగా,సుందరంగా ఉంది.వృత్తకార ఆకారంలో ఉంది.ఆలయంలోని ఒక పెద్ద మండపంపై శీతలాంభ దేవి ఆలయం ఉంది.దాని చుట్టూ రంగు రంగుల విగ్రహాలు దర్శనమిస్తాయి.వర్షపు నీరు నేరుగా అక్కడే పడటం విశేషం.గణపతి విగ్రహం: ఆలయంలోకి ప్రవేశించగానే ఎడమ వైపు శ్రీ గణపతి విగ్రహంను మొదట దర్శించాకే భక్తులు అమ్మవారిని,శ నేశ్వరుడిని,ఇతర దేవతలను దర్శిస్తారు.సంతానంలేనివారు : గణపతికి కుడి వైపున అశ్వర్థ చెట్టు భక్తులకు దర్శనమిస్తుంది.అక్కడే అమ్మవారి మహాభీజాక్షర మంత్రం కనిపిస్తుంది.పిల్లలు లేనివారు అమ్మవారికి రంగు రంగుల గాజులు సమర్పిస్తారు.శీతలాంభదేవిని పూజించిన భక్తులకు అష్టఐశ్వర్యాలు,ఆయురారోగ్యాలు సిద్దిస్తాయని అపార నమ్మకవిశ్వాసం.శనీశ్వరుడు: అమ్మవారి ఆలయం వెనుక శనీశ్వరుని సన్నిధి కలదు.ఈ సన్నిధిలో నవగ్రహాల మధ్య కవచం ధరించి ఉన్న శ్రీ శనీశ్వరుడిని గమనించవచ్చు.భక్తులు పూజలు,అభిషేకలు,వ్రతాలు స్వామి వారికి జరిపిస్తారు.పూజలు: వివాహం కాలేనివారు,సంతానం లేనివారు,వ్యాపారంలో వృద్ధి చెందాలని అనుకునేవారు శ్రీ శనేశ్వర స్వామిని కొలుస్తారు.పెళ్లి జరగడానికి మంగళ్యం పూజ,వ్యాపారంలో వృద్ధి చెండడానికి ప్రాకార పూజ హరిపిస్తారు.కళాత్మకంగా: పూజ విధానం కాస్త వైవిద్యంగా ఉంటుంది.పూజకు కావాల్సిన అన్ని వస్తువులు ఇక్కడే లభిస్తాయి.ఎత్తయిన





గోపురాలు,శిల్పకళ తొరణాలు,లేకున్నా ఆలయం కళాత్మకంగా చూడముచ్చటగా ఉంటుంది.భక్తులు బస: రోజు వేలాది మంది దర్శించుకునే పావగడ శ్రీ శనేశ్వర క్షేత్రంలో సరిపడా కళాశాలలు,సత్రాలు,హెూటళు ళ్ళ,లాడ్జిలు,అందుబాటులో ఉన్నాయి.భోజనాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు.సౌత్ ఇండియన్ భోజనాలు,అల్పాహారాలు,అందుబాటులో సరసమైన ధరల్లో లభిస్తాయి.మొక్కులు: కోరికలు నెరవేరిన భక్తులు మరల శ్రీ శీతలాంభ దేవి,శ్రీ శనేశ్వర స్వామి వారి ఆలయంనకు వచ్చి పూజలు జరిపించి,మొక్కులు తీర్చి ఆనందిస్తారు.పావగడ పక్కనే కోటమీద పెద్ద కోట ఉంది సమయం ఉంటే చూసి వస్తే మంచిది.పావగడ శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం ఎక్కడ ఉంది?: బెంగళూరు నుండి 175 కిలోమీటర్లదూరంలో,అనంతపురము నుండి 114 కిలోమీటర్ల దూరంలో,తుమకూరు నుండి 98 కిలోమీటర్ల దూరంలో కల్యాణదుర్గం నకు 60 కిలోమీటర్ల దూరంలో పావగడ కు సమీపన 40 కిలోమీటర్ల దూరంలో హిందుపురం రైల్వే స్టేషన్ కలదు.ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉన్న కర్నాటక పావగడ కు తెలుగు భక్తులు కూడా అధిక సంఖ్యలో వాస్తువుంటారు.శ్రీ శనిశ్వర స్వామి వారి ఆశీస్సులు కోసం రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు స్వామి వారి కృపకు పాత్రులు అవుతున్నారు.

**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు, తమ్మడేపల్లి అమరాపురం మండలం,శ్రీ సత్యసాయి జిల్లా.**

# 'హైదరాబాద్ స్కూల్'లో అత్యుత్తమ బోధన




- విద్యతోపాటు సామాజిక, రాజకీయ, క్రీడా, సాంస్కృతిక, సామాజిక, అధునాతన ఏఐ అంశాలపై అవగాహన
- ఘనంగా ఎలక్షన్ డే
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- ప్రయోగాత్మకంగా వివరించిన హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు

**అనంతపురం జులై 25 మనంన్యూస్ :** అనంతపురం నగరానికి అత్యంత సమీపంలో గార్లదిన్నె పట్టణానికి సమీపంలో లోలూరు క్రాస్ వద్ద టయోటా షోరూం కి ఎదురుగా ఉన్న 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తోంది. హైదరా బాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యా యులు అత్యుత్తమ బోధనతో విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పునాది వేయడానికి, విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబర చడానికి విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక, ఆధునిక ఏ.ఐ రంగాలపై అవగాహన కల్పిస్తున్నారు. సమతుల్య అభివృద్ధిని సాధిస్తూ పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యను ఆనందదాయకంగా మార్చడమే తమ లక్ష్యం అని హైదరా బాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జీ.ఎం రామసుబ్బారెడ్డి, సీ.ఈ.ఓ ప్రతాపరెడ్డి, ఏ.జీ.ఎం. శంకరనారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్ తెలిపారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే శైలి, అవగాహన, సామర్థ్యానికి అనుగుణంగా నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్యను ఆసక్తికరంగా మారుస్తూ వారిలో ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా బోధన విధానాన్ని రూపొందించినట్లు సీ.ఈ.ఓ ప్రతాపరెడ్డి తెలిపారు. పాఠశాల విద్యకు తోడుగా నిర్వహించే సహ పాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని పాఠశాల జీవితాన్ని ఉత్తేజ భరితంగా మార్చి వారి ప్రతిభను వెలికి తీసేక్రీడా,యోగ,ధ్యానం,డిబేట్స్, క్విజ్, కవిత, డ్రాయింగ్, వ్యాస రచనలు, పెయింటింగ్, నృత్యాలు, గేయాలు వంటి పోటీలతో జీవితాన్ని అర్థం చేసుకుని సహ పాఠ్య కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు జి.ఎం సుబ్బారెడ్డి వివరించారు. ప్రతి విద్యార్థికి నాయకత్వ లక్షణాలను నేర్చుకుని, విలువైన అవకాశం కల్పిస్తూ ఓటు హక్కు– ఒక గొప్ప బాధ్యత అనే కాన్సెప్ట్ తో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్తులకు శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకొని పౌర బాధ్యతను కలిగి, పాఠశాల అభివృద్ధికి కట్టుబడి భవిష్యత్తు లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏ.జీ.ఎం శంకరనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.ఎం రామసుబ్బారెడ్డి, సీ.ఈ.ఓ ప్రతాపరెడ్డి, ఏ.జీ.ఎం శంకరనారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థులు పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




**గోరంట్ల జూలై 25 మనంన్యూస్ :** గోరంట్ల మండలం కాగానపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు సహకారంతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూదిలి వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ సహెూ పాధ్యాయులు గంగిరెడ్డి ,కిష్టప్ప, నాగేంద్ర, పాఠశాల సమగ్రాభివృద్ధికి కృషి చేశారని కొనియాడరు.. బదిలీపై వెళ్లిన ప్రధానోపా ధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల నిర్మాణాత్మకంగా మరియు పిల్లలు సృజనా త్మకంగా అభివృద్ధి పరచడమే కాకుండా 2022 సంవత్స రంలో కలెక్టర్ ద్వారా ఈ పాఠశాల స్వచ్ఛ విద్యాలయం పురస్కారం అందుకోవడం తమకెంతో గర్వంగా ఉం దని, ఇందుకు సహకరించిన సహెూపాధ్యాయులు పేరెంట్ కమిటీ సభ్యులకు అధికారులకు అందరికీ పాఠశాల సిబ్బంది తరపున ధన్యవా దాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నారాయణ స్వామి, శ్రీకాంత్, నంజప్ప వెంకట నరసప్ప, సిఆర్ఎంటి అరుణ ఉపాధ్యాయులు నాగేంద్ర , ఫణీంద్రకుమార్ పేరెంట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు గ్రామ పెద్దలు అరుణ్ కుమార్ రెడ్డి, రమేష్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అగళి బీసీ బాయ్స్ హాస్టల్‌ను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్



**అగళి జూలై 25 మనంన్యూస్ :** అగళి మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు.విధ్యార్థుల హాజరు పట్టీని పరిశీలించి విధ్యార్థులకు సరైన వసతులు అందుతున్నాయా లేదా అని విధ్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విధ్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించాలని వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డెన్ కి సిబ్బందికి తెలియజేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలన్నారు.ఈసందర్భంగా స్టోర్ రూమ్,వంటగది, టాయిలెట్, బాత్రూం, సింటెక్స్ ను తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమన్నారు.దోమల బెడద నుంచి విద్యార్థులకు అసౌకర్యం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమములో ప్రత్యేక అధికారి చంద్రశేఖర్,వార్డెన్ సికిందర్ భాష, సిబ్బంది రఘు, లక్ష్మీ దేవి, అమ్మాజమ్మ,ఎంపిఈఓ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదు



**పుట్టపర్తి జూలై 25 మనంన్యూస్** : క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము వహించరాదని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూచించారు. శుక్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని యనమల పల్లి వృద్ధాశ్రమంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి , ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము, పౌష్టికారము కొరకు రూ 6000 ఇస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సివై టిబి పరీక్షలు చేయుదురని వ్యక్తి గత , పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం కొనసాగించాలని, కోరారు. ఈ కార్యక్రమములో హెచ్వి రాజేశ్వరి, ఆశ కార్యకర్త అమృత, వృద్ధాశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ మహిళలు వికలాంగులపై జరుగుతున్నటువంటి దాడులను ఖండిస్తున్నాం

**కళ్యాణదుర్గం జూలై 25 మనంన్యూస్** : ప్రభుత్వ అధికారులు పోలీసులు అధికార నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 30వ తేదీన అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహా ధర్నా నిర్వహించడం జరుగుతుంది అక్కడి నుండి ర్యాలీగా ఎస్పీ ఆఫీసుకు వెళ్ళి మెమొరాండం ఇవ్వడం పెరుగుతుంది. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకేసువిలువనుతగ్గిస్తూ దాడులను ప్రోత్సహిస్తున్నటువంటి పోలీసుల వ్యవహారతీరుపైఈకార్యక్రమంజరుగును కార్యక్రమంలో వికలాం గుల హక్కులజాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత్ కుమార్ వైసిపి వికలా ంగుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ ఉద్దీప్ సింహా దొణస్వామి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్‌మానిటరింగ్‌కమిటీ సభ్యుడు మోహన్ దళిత గిరిజన నాయకులు గూనిపల్లినాగరాజుకామక్కపల్లి గురుమూర్తి కుళ్లాయప్ప చెలిమప్ప రామచంద్ర శ్రీరాములుశంకర్ ఆకాష్ చాపిరి నాగరాజు దేవేంద్ర రవి నల్లప్ప పాల్గొన్నారు



# వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశావు

■ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు ■ సర్వసభ్య సమావేశంలో బయటాయింపు ■ ఎంపీపీ హేమలత పై టిడిపి నాయకులు ఆగ్రహం



**ఆత్మకూరు జులై 25 మనంన్యూస్ :** వైసిపి అధికారంలో ఉన్నప్పుడు మీరు ఏం చేశారు అప్పుడు గ్రామాల అభివృద్ధి పై నిర్లక్ష్య ధోరణి వ్యవహరించిన మీరు ఇప్పుడు అభివృద్ధి పనులను అడ్డుకోవడం సమంజసమా మండల పరిషత్ అధ్యక్షురాలుగా మీకు బాధ్యత లేదా గ్రహించి అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు సహకరించాలని ఎంపీపీ హేమలతపై రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ నాయకులు గడికూటి నారాయణస్వామి మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు మరి కొంతమంది నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుబ్బర హేమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎంపీపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టిడిపి నాయకులు అధికారుల దృష్టికి తెలిపారు మీ సమన్వయ లోపం కారణంగా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీత గ్రామాలను అభివృద్ధి బాట నడిపించాలని అహర్నిశలో పాటుపడుతున్నారు అయితే మీరు సమన్వయ లోపంతో ప్రభుత్వ ఆశయాన్ని నీరుగార్చడం సరికాదన్నారు ఉపాధి పథకం ద్వారా రైతులకు గోకులం షెడ్లు సిసి రోడ్లు పండ్ల మొక్కల పెంపకం సంక్షేమ పథకాలు అమలు తీరు ఎందుకు ఆలస్యం అవుతుందని మండిపడ్డారు ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూపథకాలకుసంబంధించిన తీర్మానాలను ఎంపీపీ హేమలతకు పంపించామని ఆమె రిజెక్ట్ చేయడం వల్ల ఆలస్యము అవుతుందని టిడిపి నాయకులకు తెలిపారు దీంతో టిడిపి నాయకులు ఎంపీపీ వైఖరి మార్చుకోవాలని సమావేశంలోనే బయటాయించారు వ్యతిరేకంగా నినాదాలు తెలిపారు తీర్మానాలపై సంతకాలు చేసి అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ప్రజా ప్రతినిధిగా మీకు సరి కాదన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం మాకు బేధాభిప్రాయాలు లేకుండా అభివృద్ధి శిలాఫలకాలలో తగిన ప్రాధాన్యత ఇస్తూ గౌరవాన్ని కల్పిస్తున్నామన్నారు. అయినా మీరు రాజకీయాల చేయడం మంచిది కాదని సూచించారు మేం అధికారంలో ఉన్న మీ వైఖరి వల్ల ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వచ్చిందన్నారురాజకీయాలకన్న ప్రజా శ్రేయస్య ముఖ్యమని హితువు పలికారు ఇప్పటికైనా అధికారులకు సహకరించిఅభివృద్ధిపనులు జరిగేలా చూడాలన్నారు ఎంపీపీ పెట్టిన తీర్మానా లను పర్యవేక్షించి సహకరిస్తానని తెలుపడంతో నిరసన విరమించారు ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణమోహన్ చౌదరి నరసింహచౌదరిశ్రీనివాసరెడ్డిభూమి వెంకటనారాయణ అంకె ఆనందు కుల్లాయప్ప బాలా నాయక్ రఘునాథ్ రెడ్డి కొత్తపల్లి రమేష్ రామాంజనేయులు వెంకటేశులు ఆత్మ చైర్మన్ నాగేంద్ర కందుల ఓబుల పత్తి హక్కులన్నా ఆ దెప్ప నాయి బ్రాహ్మణ నాయకులు ఆనందు తదితరులు పాల్గొన్నారు

## టి.సి.లు ఇవ్వకుండా విద్యార్థులను వేదిస్తున్న వంశీకృష్ణ స్కూల్ యాజమాన్యం

పాఠశాలపై చర్యలు తీసుకోవాలంటూ పిఎస్‌యు ధర్నా

**ధర్మవరం జులై 25 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ పాఠశాల వారు విద్యార్థులకు టి.సీ లుఇవ్వకుండా వేదిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం పి.ఎస్.యు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల వద్ద ఆందోళన నిర్వహించారు. కార్యక్రమానికి విద్యార్థి సంఘం నాయకులు మంజుల నరేంద్ర నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు ధర్మవరం పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ పాఠశాల వారు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఫీజుల పేరిట వేధిస్తున్నారన్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రచారం నిర్వహించి ఒక్కో విద్యార్థి నుంచి రు. 80 వేల దాకా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. తమ పాఠశాలలో చేరదలచిన వారికి ఫీజులో మినహాయింపు ఉంటుందని చెప్పి పాఠశాలలో చేరిన తర్వాత ఇష్టారాజ్యాంగ వసూలు చేస్తున్నారన్నారు.ఫీజుల కోసం విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారు. వంశీకృష్ణ నోబుల్ స్కూల్ హాస్టల్లో ఉంటున్న ఓ విద్యార్థికి హాస్టల్ భోజనం ఏమాత్రం బాగులేదని, స్కూల్ కూడా తనకు నచ్చలేదని, యాజమాన్య వేధింపులను తాళలేక తనకు




టి.సీ. యిస్తే తాను వెళ్ళిపోతానని కోరగా టి.సీ. ఇవ్వకుండా వేదిస్తున్నారన్నారు. కాగా అక్కడికి మండల విద్యాశాఖ అధికారి రెడ్డప్ప రావడంతో విద్యార్థులు తమ సమస్యలు ఆయనకు మొర పెట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా టి.సి. కావాలని అడిగిన విద్యార్థికి వెంటనే ఇవ్వాలన్నారు.లేని పక్షంలో సంబంధిత ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో నకిలీ బిపిఈడి సర్టిఫికెట్లు దారులపై విచారణ జరపాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, వ్యాయామ విద్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ గౌడ్ డిమాండ్ డిఆర్‌ఓకు వినతిపత్రం

**అనంతపురం జూలై 25 మనం న్యూస్ ప్రతినిధి :** 2025 మెగా డిఎస్‌సిలో నకిలీ బి.పి.ఈ.డి సర్టిఫికెట్‌దారులపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐవైఎఫ్, ఏపీ వి.వి.పి.ఎస్ నాయకులు డిమాండ్ చేస్తూ ఇన్చార్జ్ డిఆర్ఓ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్,ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ గౌడ్ లు మాట్లాడుతూ 2025లో నిర్వహించిన మెగా డి.ఎస్.సి.లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు అఖిల భారతీయ యువజన సమాఖ్య రాష్ట్ర కమిటీ, ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్యా పోరాట సమితిలు తీవ్ర ఆందోళనలు చేస్తున్నాయన్నారు. ఎంతో మంది అభ్యర్థులు ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగాల్లో పని చేస్తూనే తప్పుడు మార్గాల్లో బి.పి. ఈ.డి సర్టిఫికెట్‌లు పొందినట్లు తెలిసిం దన్నారు. వ్యాయామ విద్య శిక్షణకు హాజరు కాకుండానే అనర్హులుగా పరీక్ష రాసి, అర్హతను పొంది, నిజంగా శిక్షణ పొందిన నిరుద్యోగుల హక్కులను హరిస్తున్నారన్నారు. ప్రధానంగా కనిపిస్తున్న అనర్గళ పద్ధతులు, కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తూనే బి.పి.ఈ.డి చేసినవారున్నారన్నారు. సచివాలయం, సర్వశిక్షా అభియాన్ వంటి ప్రభుత్వ సేవల్లో విధులు నిర్వహిస్తూ శిక్షణ పొందినవారు కూడా ఉన్నారన్నారు.ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తూ బి.పి.ఈ.డి చేసినవారు.నాల్గవ సెమిస్టర్ పూర్తి కాకముందే డి.ఎస్.సికి దరఖాస్తు చేసినవారు ఉన్నారన్నారు.ప్రతి అభ్యర్థి యొక్క ఆధార్



కార్డు ఆధారంగా వారి పీఎఫ్ వివరాలు పరిశీలించాలన్నారు. ఉద్యోగం చేస్తూనే శిక్షణ పొందిన వారి సర్టిఫికెట్‌లను రద్దు చేయాలన్నారు.నిజంగా నిబంధనల మేరకు శిక్షణ పొందిన అభ్యర్థులకు మాత్రమే డి.ఎస్.సి ఎంపికలో అవకాశం కల్పించాల న్నారు.ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, నియామక ప్రక్రియను పారదర్శకంగా కొనసాగించాలన్నారు. డిఎస్సి నియామక ప్రక్రియలో న్యాయం, సమానత్వం కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకోవాలని ఏ.ఐ. వై.ఎఫ్,ఏ.పీ.వి.వి.పి.ఎస్ రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాసులు, అభ్యర్థులు ధనుం జయ, బాబ్జి, రమేష్,నాగభూషణం, మధుసాయి పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్పిఎమ్‌లకు గడువు పొడిగింపు



**డి. హిరేహాల్ జూలై 25 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని తహ సిల్దార్ కార్యాలయం నందు భూముల రీ సర్వే జరిగిన గ్రామాలలో జాయింట్ ఎల్పీఎంలకు సబ్ డివిజన్ డ్రైవ్ ను ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు ప్రభుత్వం పొడిగించినట్లు తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు . కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా సమాచారాన్ని రైతులకు మీడియా ద్వారా తహసిల్దార్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ పట్టాదారులు నమోదైన రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడంలో నెలకొన్న ఇబ్బందులు తొలగించేందుకు ప్రత్యేకంగా సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టామన్నారు. రెవెన్యూ శాఖ సబ్ డివిజన్ సేవల కు నిర్ధారించిన రుసుము 550లో 500 మినహాయింపు ఇచ్చామన్నారు .నామాత్రంగా దరఖాస్తు రుసుము 50 రూపాయలకు సంబంధించిన గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ వద్ద చెల్లించాలి.తదుపరి జాయింట్ పట్టాదారులకు ఉచితంగా సబ్ డివిజన్ చేస్తామన్నారు .ఈ డిసెంబర్ 31 లోపు దరఖాస్తు చేసుకునే వారికి అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఈ సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు.

## నేడే మొదటి శ్రావణ శనివారం ప్రారంభం

– శ్రావణ శుక్రవారం నుండే ఆలయాల్లో సందడి

– భక్తులకు ఇష్టమైన మాసం...ఆలయాల్లో పూజలు అధికం



**బొమ్మనహాల్ జూలై 25 మనంన్యూస్ :** తెలుగునెలల్లో 5వ నెల శ్రావణమాసం. వర్షాకాలంలో వచ్చే ఈ నెలలో ప్రతిరోజు ఆధ్యాత్మికంగా విశేషమైన ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ నెలలో వచ్చే పండుగలు మాత్రమే కాదు సోమ,మంగళ, శుక్ర,శని వారాలకు ప్రత్యేకత ఉంది. ఈ క్రమంలో శుక్రవారం శ్రావణ మాసం ప్రారంభం కాగా ఆలయాల్లో భక్తుల సందడి కనిపించింది. ఈ నేపథ్యంలో పలు ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్య లో హాజరై అమ్మవార్లను, ఆంజనేయస్వామి ఆలయాలను సందర్శించి దర్శించు కుంటారు.కావున నేడు అనగా 26 శనివారం రోజునుండి శ్రావణ మాసం ప్రారంభం కానున్నట్లు ఆలయ ఎండోమెంటల్ అధికారి నరసింహా రెడ్డి తెలిపారు.ఇక పూర్తి వివరాల్లోకి వెళితే రాయదుర్గం నియోజకవర్గం లో ఎంతో ప్రసిద్ధి గాంచిన ఆలయాలు డి. హీరేహాల్ మండలంలో మురడి ఆంజ నేయస్వామి, బొమ్మనహాల్ మండలంలోని నేమకల్లు గ్రామంలోని ఆంజనేయస్వామి, గుంతకల్ సమీపాన గల కసాపురం ఆంజనేయస్వాముల పుణ్యక్షేత్రాలను శ్రావణమాసం లోని సోమ, మంగళ, శుక్ర, శని వారాల్లో ఒకే రోజు మూడు ఆంజనేయస్వాముల వారిని దర్శించుకుంటే ఎంతో పుణ్య ఫలం దక్కుతుందని భక్తుల నమ్మకం.కావున కర్ణాటక, ఆంధ్ర, పలు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున సందర్శించి ఒకే రోజు మూడు ఆంజనేయ స్వాముల పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటారు. కావున భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయం ఈఓ నరసింహ రెడ్డి తెలిపారు.

## ప్రజల కోసం బాధ్యతాయుతంగా పనిచేసే ప్రభుత్వం చంద్రబాబుది

– సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ధ్యేయం – ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

– సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మారాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**బుక్కపట్నం జూలై 25 మనంన్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో బాధ్య తాయుతంగా పనిచేసే సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మారాల పంచాయతీలో శుక్రవారం మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు పట్టి ఎమ్మెల్యే పల్లె సింధూర నుదుటిన తిలకం దిద్దారు. ఇంటింటి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానికంగా నెలకొన్న సమస్యలపై అర్జీల ద్వారా విన్నవించుకున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలకు ఎంతో ఓపిగ్గా విని సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువపై బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని రామస్వామి నాయక్ తాండా ,బాలే నాయక్ తండా రైతులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి విన్నవించుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఇంటింటి కార్యక్రమంలో భాగంగా మారాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. పాఠశాలలో బోధిస్తున్న విద్య విధానాలను,మధ్నాహ్న భోజనం పై విద్యార్థులతో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు పుస్తకాలు , బ్యాగులు ,కూర్చునే బెంచీలు ,త్రాగునీరు మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు సన్న బియ్యం తో ఎంతో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక



చర్యలు తీసుకున్నారని విద్యార్థులకు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ప్రధాన ఉపాధ్యా యులకు మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు. అనంతరం నాలుగు, ఐదవ తరగతి విద్యార్థులకు సైన్స్ పాఠ్యాంశంలో ఉన్న కిరణజన్య సంయోగ క్రియ పాఠాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు ,ప్రభుత్వ అధికారులు, మండల టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి ,టీడీపీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు , గూనిపల్లి సహకార సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,గంగాధర్ యాదవ్ , మారాల చెరువు సంఘం అధ్యక్షులు నాగరాజు డీలర్ డీలర్ చంద్ర ,ఓబులేసు దుర్గమప్ప,తిప్పయ్య ఆంజ నేయులు,కిష్టప్ప,రామానాయుడు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ఎంపీపీ రమణారెడ్డి

**నల్లచెరువు జులై 25 మనంన్యూస్ :** అధికారులు సమన్వయంతో సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ రమణారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా పలు శాఖల అధికారులు, నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని వైస్ ఎంపీపీ నారాయణస్వామి ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ దృష్టికి తీసుకువెళ్లారు.పై అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు ఆమె తెలిపారు. ఐహెచ్ఎల్ మరుగుదొడ్లు కొరకు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని కవిత దృష్టికి తీసుకువెళ్లగా ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలంగా ఎటువంటి లబ్ధిదారులు ఎంపిక జరగలేదన్నారు.పై స్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్తామని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. అల్లుగుండు పంచాయతీ యందు స్ట్రీట్ లైట్ ల కొరకు పోల్మాన్లు మంజూరు చేయాలని కార్యదర్శి విజయ్ కుమార్ విద్యుత్ శాఖధికారి జనార్ధన్ ను కోరగా పై స్థాయి అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉబిచెర్ల నూతన సచివాలయం ముందు ఉన్న చెత్తను తొలగించేందుకు సహకరించాలని ఎంపీపీ రమణారెడ్డిని కార్యదర్శి నాగేశ్వర్రెడ్డి కోరగా ఎంపీపీ రమణారెడ్డి స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా నిర్మించిన తలమర్లవాండ్లపల్లి.వై సచివాలయాల యందు ఉన్న సమస్యలను అధికారుల




దృష్టికి తీసుకువెళ్లారు సంబంధిత కార్యదర్శులు. వాటి సమస్యను వెంటనే పరిష్కరించేలా సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు హాజరై ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా చదివి వినిపించారు.ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ మండల అధికారులు సర్వసభ్య సమావేశానికి నిర్దేశిత సమయంలో హాజరుకావాలని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.సర్వసభ్య సమావేశం ప్రారంభమై గంట గడుస్తున్న అధికారులు వస్తూనే ఉన్నారని మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి నిర్దేశిత సమయంలో హాజరవ్వడానికి అంత నిర్లక్ష్యం ఏమిటని ఎంపీడీవో రఘునాథ్ గుప్తాను ప్రశ్నించారు. ప్రజలతో మమేకమై గ్రామస్థాయిలో గల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుండాలన్నారు. తహసిల్దార్ జమానుల్లా ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా విచ్చేసిన తనకు మీ గ్రామస్థాయి నుండి గల భూ సమస్యలపై తమను సంప్రదించాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైద్యశాఖ,విద్యాశాఖ,వ్యవసాయ శాఖ,హార్టికల్చర్,ఇరిగేషన్ ,వెటర్నరీఆర్ అండ్ బి.ఆర్టీసీ,ఇంటి నిర్మాణ. ఉపాధి హామీ,పోలీస్, అటవీశాఖ అధికారులతో పాటు తదితర శాఖ వారు హాజరై ప్రభుత్వం నుండి తమ శాఖ ద్వారా వచ్చే పథకాలను చదివి వినిపించారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు. సర్పంచులు. కార్యదర్శులు. తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం ఆర్డిటి మైదానంలో క్రీడల మహోత్సవం

– కబడ్డీ, క్రికెట్ ఫైనల్స్ విజయవంతం – మంత్రి సత్యకుమార్ ఆశీస్సులతో క్రీడా ప్రాంగణంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు – కబడ్డీ – క్రికెట్ పోటీల్లో కొత్తపేట పాఠశాల ముందంజ – నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం జూలై 25 మనంన్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరంలోని ఆర్డిటి మైదానంలో శుక్రవారం నిర్వహించిన స్కూల్ టోర్నమెంట్,సీజన్ 3 కబడ్డీ, క్రికెట్ ఫైనల్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగి సాయి.ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాయి. బహుముఖ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచాయి. ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరై, మ్యాచ్‌లను ప్రారంభించి, విజేతలకు ట్రోఫీలు అందజేశారు. బాలికల విభాగంలో కబడ్డీలో కొత్తపేట మున్సిపల్ హై స్కూల్ జట్టు విజేతగా నిలవగా, కేజీబీవీ మోటమర్ల జట్టు రన్నర్ గా నిలిచింది. బాలుర విభాగంలో కొత్తపేట ఎస్పీసీఎస్ రైల్వే స్కూల్ జట్టు విజేతగా,గొట్లూరు జెడ్పీహెచ్ఎస్ జట్టు రన్నరప్‌గానిలిచింది. క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో మున్సిపల్ స్కూల్ కొత్తపేట జట్టు విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే హై స్కూల్ విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రతిభ, క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఈ తరహా పోటీలు ఎంతో అవసర మన్నారు.. మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శ నంలోధర్మవరం నియోజకవర్గంలో విద్య, క్రీడా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు. క్రీడా పోటీలువిజయవంతంకావడంలోకీలకంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, దాత లను ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. విద్యార్థుల కృషి, టీచర్ల నిబద్ధత, సంఘటిత సహకారం ఈ టోర్న మెంట్‌ను ఘనవిజయంగానిలిపిందనినిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండలబీజేపీఅధ్యక్షుడుఆకులేటిభాస్కర్,బీజేపీ నాయకులు బిల్లే శ్రీని వాస్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, పోతులనాగేపల్లి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే



▪ యర్రగుంటలో నేల పట్లలో పడకేసిన పారిశుధ్యం ▪ అస్తవ్యస్తంగా డ్రైనేజి కాలువలు ▪ రోడ్లపైనే మురుగు నీరు
▪ రోజులు తరబడి రోడ్లపైనే నిలిచిన మురికి నీరు ▪ దోమలకు అవాసంగా మారిన వీధులు ▪ సీజనల్ వ్యాదులు బారిన పడుతున్న ప్రజలు
▪ ప్రజల ఆరోగ్యం పాలకులకు, అధికారులకు పట్టదా? ▪ ప్రభుత్వాలు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ద వహించాలన్న సంకల్పం నీరుగారితోంది



**కణేకల్ జూలై 25 మనంన్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ద వహించాలని, ఎక్కడ ప్రజలు రోగాల భారీన పడకుండా చూడాలని అనేక పథకాల పేర్లతో కోట్లు వెచ్చించినప్పటికీ గ్రామ స్థాయిలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం తో ప్రభుత్వ ఆశయాలు నీరుగారుతోంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత స్థాయి అధికారుల సమక్షంలో ఫోటోలకు ఫోజులిస్తూ ఆరోజుకే హడావుడి చేస్తూ ఉండే గ్రామ స్థాయి అధికారులు మరుసటి రోజుకే భూ స్తాపితం. ఆ అధికారులు రోజు ఆరోడ్ల గుండా వెళ్ళినప్పటికి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని యర్రగుంట గ్రామ పంచాయతీలో పారుశుధ్యం పడకేసింది.డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రభుత్వాలు మారిన ఆ గ్రామంలో పారిశుధ్యాన్ని పారద్రోలిన పాపన పోలేదని ప్రజలు వాపోతున్నారు. చినుకు పడితే చిత్తడే,వారాలు తరబడిన రోడ్ల యందు నీరు నిల్వ ఉండి అవి నీలి రంగులో మారి దోమలకు నిలయంగా మారాయి.రాత్రి సమయం లో ఆ దోమలు కుట్టడంతో రోగాల భారిన పడతామని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని నివసిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేసారు. ఆ గ్రామంలో పలు వీధుల్లో సంవత్సరాల తరబడిన మురికి నీరు నిల్వ ఉన్నప్పటికీ పారుశుధ్యాన్ని పారద్రోలాల్సిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని మండి పడ్డారు.ఇంకెన్నాళ్ళు ఈ అవస్థలు.ఆ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నప్పటికీ పారిశుధ్యం పై అవగాహన కల్పించాల్సినప్పటికీ ఏనాడు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రోడ్ల గుండా ముసలి, ముదక, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఆ రోడ్ల గుండా వెళ్లాల్సిందే. ఆ మురికిలో నడిచి పిల్లలు అలానే ఇంట్లోకి వెళ్లడం తో సీజనల్వ్యాదులభారిన పడాల్సివస్తుందని భయోందలనలో ఉన్నారు. కావున ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి పడకేసిన పారిశుధ్యాన్ని పారద్రోలి ప్రజల ఆరోగ్యాలను కాపడాలని ప్రజలు కోరుచున్నారు.



## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం జూలై 25 మనం న్యూస్ :** విజయవాడలోని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు ఆంధ్ర రత్న భవన్ లో ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిలా ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరిన రాయదుర్గం గౌని ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలంది ంచినందుకు పీసీసీ చీఫ్ షర్మిల కు ధన్యవాదములు తెలిపారు.రాయదుర్గంలో రైతు రక్షణా వేదికను స్థాపించి అన్నదాతల సమస్యల నివారనే ధ్యేయంగా రాజకీయ అరంగేట్రం చేసి తనదైన శైలిలో అతి తక్కువ కాలంలో ప్రజాభిమానాన్ని చురగొన్న నాయకుడనని గుర్తించి తమ పార్టీకి ఆహ్వానించి రాయదుర్గం నియోజకవర్గం బాధ్యతలు అప్పగించ్చినందుకు షర్మిలా డీసీసీ అధ్యక్షులు మధుసూదనరెడ్డి తనపై ఉంచుకున్న నమ్మకాన్ని వమ్మ చెయ్యకుండా పార్టీ గెలుపు కొరకు తన వంతుగా కృషి చేస్తానన్నారు.ఈ నేపథ్యంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పార్టీలో చేరారు,ఈ కార్యక్రమంలో రాయదుర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, ఎన్ఎస్యూఐజోసెఫ్,దేవిరెడ్డిపల్లిలోకనాథ్ రెడ్డి, మంజు, రాజు పాల్గొన్నారు.

## పేకాటరాయలను, మట్కా నిర్వాహకులను పోలీసులు అరెస్టు

**గుత్తి రూరల్ జులై 25 (మనంన్యూస్):** గుత్తి పట్టణంలోని పోలీసుల ఆధ్వర్యంలో పేకాటరాయలను, మక్కనివాకుల పై పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి వారిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు గుత్తి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి గుత్తి మండలం అప్పేదొడ్డి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడు మంది వ్యక్తుల్ని పట్టుకుని వారి నుంచి 13600 రూపాయల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగినది. అందులో భాగంగా పట్టణంలోని అమృత టాకీస్ వెనకాల మట్కా నిర్వహిస్తున్న నగదాని శివ ఇంటిపై దాడి చేసి నలుగురు వ్యక్తుల్ని పట్టుకొని వారి వద్ద నుండి 34,300 రూపాయల నగదు, మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొంది.



## సుపరి పాలన-తొలిఅడుగు రచ్చబండలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజల సమస్యలను దగ్గరుండి పరిష్కారం చేసిన ఎమ్మెల్యే కందికుంట – భారీగా హాజరైన మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**కదిరిరూరల్, జులై 25(మనం న్యూస్):** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని గాండ్లపెంట మండలం సోమయాజులు పల్లి గ్రామంలో సుపరిపాలనలో–తొలి అడుగు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని ప్రజల సమస్యలను దగ్గరుండి పరిష్కారం చేసారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లిక్కర్ స్కామ్ చేసి పేద ప్రజల ప్రాణాలను బలి తీసుకుంది అని, అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేసి నేడు జైల్లో చిప్పకూడు తింటున్నారని, ప్రజా వ్యవస్తను ఆనాడు వైసీపీ ప్రభుత్వం దోపిడీ రాజ్యాంగా దోచుకుని జోబులు నింపుకున్నారని, ఇంకా ఏ మొఖం పెట్టుకుని ప్రజల వెళ్తున్నారో ప్రజలకు తెలపాలని ఈ సందర్భంగా తెలిపారు.అంతే కాదు రానున్న రోజుల్లో బాస్ అనే వాడిని కూడా విచారణలో తెలితే లోపల వేయడం పక్కా అని ఈ సందర్భంగా తెలిపారు.ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసనసభ్యులు దృష్టికితీసుకువచ్చారు.ఆయాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.కొన్ని గ్రామ సమస్యలనుతెలుసుకునిఅక్కడికిఅక్కడే అధికారుల తో మాట్లాడి పరిస్కారం చూపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు పర్వీన్భాను,మండలకూటమి నాయకులు, కారకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## సిలబస్ లో మార్పులు, సబ్జెక్టుల విలీనంపై అవగాహన పెంపొందించుకోవాలి

జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకట రమణ నాయక్ – జూనియర్ కళాశాలల యజమాన్యాలు, ప్రిన్సిపాల్స్‌తో సదస్సు



**అనంతపురం, జులై 25 మనంన్యూస్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి సూచనల మేరకు శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల యజమాన్యాలు, ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. సమా వేశంలో జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి యం.వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యా సంవత్సరము 2025-26లో మొదటి సంవత్సరము ఇంటర్మీడియట్ విద్యా సంబంధిత సంస్కరణలలో భాగంగా సిలబస్‌లో మార్పు, సబ్జెక్టు కలయిక, ప్రశ్నపత్రంలో మార్పుల గురించి ఆయన వివరించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యను అభ్యసించు విద్యార్థులుఈ గ్రూప్‌లను ఎంచుకుంటారు.ఎంపీసీ బైపీసీ,సీ. ఈ.సీ,ఎం. ఈ.సీ, హెచ్.ఇ.సి వంటి గ్రూప్ సబ్జెక్టులతో పాటు పార్ట్ వన్‌గా ఇంగ్లీష్ ను, పార్ట్ 2 లో రెండవ భాషగా తెలుగు, సంస్కృతం,ఉర్దు, అరబిక్, తమిళ్, కన్నడ, ఒరియా, పర్సియన్, ఫ్రెంచ్, మెయిన్ సబ్జెక్టు లైన మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ,హిస్టరీ, ఎకనామిక్స్,కామర్స్, సివిక్స్,లేదా మైనర్ సబ్జెక్టు లైన జియోగ్రఫీ, లాజిక్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మోడరన్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, మోడరన్ లాంగ్వేజ్ తెలుగు, మోడరన్ లాంగ్వేజ్ ఉర్దూలలో ఏదైనా ఒక సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చును. ఎంపీసీ విద్యార్థులు అడిషనల్ గా ( 6వ సబ్జెక్టుగా) ఆప్షనల్ సబ్జెక్టు బయాలజీ, బీపీసీ విద్యార్థులు అడిషనల్‌గా 6వ సబ్జెక్టుగా ఆప్షనల్ సబ్జెక్టు మాథ్స్ ను ఎంపిక చేసుకోవచ్చును. ఈ అడిషనల్ 6వ సబ్జెక్ట్ ను విద్యార్థులు తమ స్వంత రిస్క్ తో చదవ వలసి వుంటుందన్నారు.మాథ్స్ ఏ, మాథ్స్ బి. సబ్జెక్టులను విలీనం చేసి మాథ్స్,బాటనీ, జూవాలజి సబ్జెక్ట్ లను విలీనం చేసి బయాలజీ సబ్జెక్టుగా 2025-26 మొదటి సంవత్సరము చదివే విద్యార్థులకు అమలు చేయడం జరిగిందన్నారు. ద్వితీయ సంవత్సరంలో గ్రూప్ లలో, సబ్జెక్టుల విలీనంకానీ, ప్రశ్నపత్రంలో మార్పులు చోటు చేసుకోలేదన్నారు. అయితే 2026-27 విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో కూడా గ్రూప్ లలో మార్పు, సబ్జెక్టుల విలీనం, ప్రశ్నపత్రంలో మార్పులు జరుగుతాయన్నారు. ఈ మార్పులను విద్యార్థులు వారి తల్లితండ్రులు గమనించాలన్నారు. ఇందులో అనుమానాలను నివృత్తి చేసుకోవటానికి సంబధిత కళాశాల ప్రిన్సిపాల్స్ ను సంప్రదించాలని కోరారు.



# ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే వరకు విశ్రమించేది లేదు

**– ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండటం మా కర్తవ్యం.. పరిటాల శ్రీరామ్ – మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీరామ్ – ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం జూలై 25 మనం న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే వరకు తాము విశ్రమించేది లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్ట మొదటిసారిగా పరిటాల శ్రీరామ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించగా కార్యక్రమాన్ని అందరికంటే ముందుగా శ్రీరామ్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు మరో కొత్త ఆలోచన చేశారు. మీ సమస్య-మా బాధ్యత అనే కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలో ప్రారంభించారు. ధర్మవరం పట్టణంలోని శివానగర్, కేశవ నగర్ లలో ఈ కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించారు. ముందుగా పరిటాల శ్రీరామ్ శివానగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. కేశవ నగర్ లో కూడా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించాలని పరిటాల శ్రీరామ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తమ దృష్టికి అనేక సమస్యలు వచ్చాయన్నారు. వాటి పరిష్కారానికి కచ్చితంగా తాము కృషి చేయాల్సిన బాధ్యత ఉందని భావించామన్నారు. కనుకనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరించి వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నదే తమ లక్ష్యమన్నారు. గతంలో గ్రీవెన్స్ లు ఉన్నప్పటికీ కూడా అధికారులపై పూర్తి బాధ్యత పెడుతున్నారన్నారు. ప్రతిరోజు అధికా రులకు వచ్చే సమస్యల వలన అవి మరుగున పడే అవకాశం ఉంద న్నారు. అందుకే ప్రజల నుంచి ప్రతి ఫిర్యాదుకు స్థానికంగా ఉండే నాయకులు బాధ్యతలు తీసుకొని అవి పరిష్కారమయ్యేవరకు చూస్తారన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యేవి స్థానికంగానే చూస్తామన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాల్సిన వాటి గురించి ఒక ప్రణాళిక ప్రకారం పని చేస్తామని వివరించారు. ఇప్పటి వరకు పింఛన్ల సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయ న్నారు. పింఛన్లు అర్హత లేని వారికి ఎక్కువగా వస్తున్నా యన్నారు. అలాగే అర్హత ఉండి కూడా ఇవ్వడం లేదన్న పిర్యాదులు వచ్చాయన్నారు. హౌస్ మ్యాపింగ్ విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇప్పుడు ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒకే రేషన్ కార్డులో ఉన్నారన్న కారణంతో.. చాలా మందికి పథకాలు అందడం లేదన్నారు. హౌస్ మ్యాపింగ్ అంశాన్ని రాష్ట్రస్థాయిలో అధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే



గతంలో ఇంటి పట్టాలు ఇచ్చి తర్వాత వాటిని రద్దు చేసి.. మరొకరికి ఇచ్చారన్నారు. వీటితో రియల్ ఎస్టేట్ వ్యాపా రం కూడా జరిగిందన్నారు. ఈ సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. మరోవైపు అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కానీ, జగన్ మోహన్ రెడ్డికి కానీ లేదన్నారు. అసలు ఏడాదిలో అమరావతిలో ఎలాంటి అభివృద్ధి జరిగిందన్నది వారి ఎమ్మెల్యేలతో కలిసి ఒక టూర్ ఏర్పాటు చేసుకుంటే తెలుస్తుందన్నారు. దానిని సాక్షి టీవీలో లైవ్ కూడా కవర్ చేస్తే ఇంకా బాగుం టుందన్నారు. ఏడాది కాలంలో అమరావతిలో ఎంతో అభివృద్ధి జరిగిందని,అది వారు అక్కడికి వెళ్లి చూస్తేనే అర్థమవుతుందని శ్రీరామ్ పేర్కొన్నారు.

# అధికారులు తనిఖీకేలు చేపడితే చాలు... ఫర్టిలైజర్‌లు బంద్

**– పర్టిలైజర్స్ మూత పడడంతో పలు అనుమానాలు – అధికారుల ముందస్తు సమాచారమా?,నాసిరకం విత్తనాలు మందులు విక్రస్తున్నారా?**

**కణేకల్ జూలై 25 మనంన్యూస్ :** మండలంలో అధికారులు తనిఖీలు చేపడితే చాలు ఆ రోజంతా మండల వ్యాప్తంగా ఉన్న పలు పర్టిలైజర్ షాపులు బంద్. ఆకస్మికంగా తనిఖీలు చేపడుతున్నప్పటికీ ముందస్తుగా ఫర్టిలైజర్ షాప్ యజమానులకు సమాచారం చేరడంపట్ల ఆ రోజంతా ఆ ఫర్టిలైజర్ షాప్ లు మూత వేయడం పట్ల పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఏపీ రైతు సంఘం రాయదుర్గం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా అధికారులు తనిఖీలు చేపడితే ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఎందుకు షాపులు బంద్ చేస్తున్నారంటూ ప్రశ్నించారు. మండలంలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్స్ మొదలైంది ఈ నేపథ్యంలో పలు ఫర్టిలైజర్స్ యజమానులు నాసిరకం విత్తనాలు, కలర్ఫుల్ గల గుర్తింపు లేని మందులను మార్కెట్లోకి తెచ్చి అక్రమార్జనే ధ్యేయంగా రైతులను మోసం చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా జోకులు నింపుకుంటున్నారు.ఇందుకు సంబంధిత అధికారులు వారిచ్చిన కాసులకు కక్కుర్తి పడి తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతే రాజు అంటారు ఆ రాజునే ముంచేస్తే ఇక పండించే వాడెక్కడ నేడు మనం ఐదు వేళ్ళతో మూడు పూటల అన్నం తింటున్నామంటే ఆ రైతన్న పండిస్తున్న పంటలు వలే మనం తినగలుగుతున్నాం. అలాంటి అమాయకులైన రైతులను మోసం చేయడం పై ఉక్కు పాదం మోపాల్సిన సంబంధిత అధికారులు తూతమాత్రంగా తనిఖీలు చేపట్టడం వలనే ప్రస్తుతం మార్కెట్లో నాసిరకం మందులు విత్తనాలు విక్రయిస్తున్న నేపథ్యంలో రైతులు అనుకున్న దిగుబడిని సాధించలేకపోతున్నారు. అప్పుల పాలై కనీసం పెట్టిన పెట్టుబడి అయినా వస్తుందా లేదో తెలియదు, వారికి వ్యవసాయమే జీవితంగా భావించిన వారు ఏమి చేయలేని పరిస్థితిలో అప్పులు కట్టలేక ప్రాణాలు కోల్పోతున్న రైతులు. ఇందుకు ఫర్టిలైజర్ షాపుల్లో సెకండ్ హ్యాండ్ మందులతో రైతులు కుందేలు అవుతున్నారని ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి అన్నారు.కనేకల్ మండలంలో ఎరువుల దుకాణాదారులు ఏ అధికారి అయినా తనిఖీలు చేపడితే చాలు, వ్యాపారులు ఆ షాపులను బంద్ చేసుకొని వెళ్తున్నారు. వారం రోజుల నుంచి కేంద్ర అధికారులు ప్రత్యేక తనిఖీ చేస్తున్నట్లు తెలుసుకుంటున్న దుకాణాదారులు చడీచ ప్పుడు లేకుండా తమ షాపులను మూసేసుకుని అందుబాటులో లేకుండా పోతున్నారు. బళ్లారి జిల్లా పక్కన ఉండడం వల్ల ఫర్టిలైజర్ షాపులోకి ఏ కొత్త మందు వచ్చిన అలాంటి కొత్త మందులను వెంటనే బళ్లారిలో సెకండ్ హ్యాండ్ రెడీ అవుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఏలాంటి మందు అయిన కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాలో అతి తక్కువ ధరలకు ఫర్టిలైజర్ షాపులకు సరఫర అవుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. బయోమందులు పంటలపై రైతులకు తెలియకుండ ట్రైలింగ్ మందులు ఇవ్వడమే కాకుండ రైతులకు అధికధరలకు మందులు అప్పులుగా ఇచ్చి వాటికి వడ్డీలు వేసి రకరకలుగా రైతులు నడ్డి విరుస్తున్నారు. అదేవిధంగా నాసిరకం ఎరువులు, విత్తనాలు, కాలం చెల్లిన మందులు అధిక ధరలకు ఎరువుల విక్రయాలు తదితర విషయాలు బయట పడుతాయేమోనన్న ఆందోళన తోనే దుకాణాలు ఇలా చేస్తున్నారనే అనుమానాలు అపోహలు బలంగా స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కొందరు అధికారులు దుకాణాదారులతో మిలాఖత్ అయి అధికారులు తనిఖీ కి వస్తున్నారంటే ముందుగానే ఫర్టిలైజర్ షాపులకు సమాచారాన్ని ఎప్పటికపుడు స్థానిక దుకాణాదారులకు ముందుగానే చేర వేస్తుండడంతో వారు షాపులను మూసివేస్తున్నారు. ఫర్టిలైజర్ షాప్స్ వారు నిజంగా ప్రజలకు మంచి మందులను సరసమైన ధరలకే అందుబాటులోకి ప్రజలకి ఇస్తున్నారని వారికి నిజంగా నమ్మకం ఉంటే అధికారులు వస్తుంటే ఎందుకు వారి షాపులకు తాళాలు వేసుకుని పక్కకు వెళు న్నారు. అనే విషయం అధికారులు కూడా ఆలోచించాలి. అలాగే అప్పుడప్పుడు వ్యవసాయాధికారులు కూడా నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. దుకాణాలపై ఏ మందు ఏదరకు విక్రయించాలి. దుకాణాలకు సంబంధించిన నియమ నిబంధనలు ఏ ఒక్క ఫర్టిలైజర్ షాపులు పాటించడం లేదు. వారి ఆడిట్ గాని రైతులకు ఇచ్చిన బిల్లులుగానీ ఎంత ధరలకి ఇచ్చారు. అనే అంశాలపై తనిఖీచేస్తే ఫర్టిలైజర్ షాపులు ప్రజలకు ఏ రకంగా మేలు చేస్తాయ లేదా అనే విషయాలకు కూడా అందరికీ అర్థమవుతుంది. వీటిపై తక్షణమే అధికారులు దృష్టి సారించి మంచి మందులను సరసమైన ధరలకే ప్రజలకు అందుబాటులో ఉండేలాగా అధికారులు చూడాలని ఏపీ రైతు సంఘంగా డిమాండ్ చేస్తున్నది.అదేవిధంగా ఈ ప్రాంతంలో హెచ్చెల్సీ ఆయకట్టు ఉండడంతో ఏటా ఖరీఫ్, రబీలో రూ. కోట్ల ఎరువులు, పురుగుల మందులను విక్రయిస్తుంటారు. కొన్ని దుకాణాల్లో నకిలీ రసాయనాలు, ప్రభుత్వ అనుమతులు లేని మందులు



విక్రయిస్తున్నా.. వ్యవసాయాధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో చివరకు రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి తక్షణమే అధికారులు వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకుని సందర్భంలో ఫర్టిలైజర్ షాపులపై దశలవారీగా ఉద్యమాలు చేయడానికి ఏపీ రైతు సంఘం పిలుపునిస్తుందని ఉన్నతాధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ న్యాయవాదుల ధర్నా

**అనంతపురం జూలై 25 మనం న్యూస్ ప్రతినిధి:** న్యాయ శాఖలో పరిష్కారానికి నోచుకోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం అనంతపురం జిల్లా కోర్టు గేటు ఎదుట న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎల్ రాష్ట్ర నాయకులు ఐదుకల్లు రవీంద్రనాథ్, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రసూల్,జాతీయ కార్యవర్గ సభ్యులు జె. రాజారెడ్డి లు మాట్లాడుతూ న్యాయ వాదుల పరిరక్షణకు చట్టం లేక పోవడం వల్ల కేసుల్లో శిక్షలు,వ్యతిరేక తీర్పులు వచ్చినప్పుడు న్యాయవాదులపై దాడులు చేయడం, హత్యలు చేయడానికి కూడా వెనుకాడక పోవడం భయందోళన కలిగిస్తోందన్నారు. వెంటనే న్యాయవాదుల పరిరక్షణ చట్టం చేయాలన్నారు. ఖాళీగా ఉన్న న్యాయ మూర్తులు, పి.పి.ల పోస్టులు భర్తీ చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కోర్టు భవనాలు నిర్మించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోర్టు ప్రాంగణంలో మహిళా విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఏ.పి. ప్రభుత్వం ఇవ్వవలసిన మ్యాచిం గ్ గ్రాంట్ రు.4 లక్షల నుండి రు.10 లక్షలకు పెంచాల న్నారు.న్యాయవాదుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి మొత్తాన్నిరు.6లక్షలనుండిరు.10 లక్షలకు పెంచాలన్నారు. వేలకు వేలు వేతనాలు అందుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగు లకుసైతంఇళ్లస్థలాలుకేటాయించాల న్నారు. అదేవిదంగా ప్రభుత్వం న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించక పోవడం అన్యాయమన్నారు. వెంటనే న్యాయవాదులకు



ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జూని యర్న్యాయ వాదులకు ఇవ్వ వలసిన స్టయిఫండ్ రూ.10 వేలకు పెంచి వెంటనే విడుదల చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవా దులకు శాశ్వత హెల్త్ కార్డులు మం జూరు చేయాల న్నారు.చనిపోయిన న్యాయవాది కుటుం బా లకు ఇవ్వవలసిన పెండింగ్ మ్యాచింగ్ గ్రాంట్ బకాయి లను వెంటనే విడుదల చేసి న్యాయవాద కుటుం బాలను ఆదుకో వాలని కోరారు. ప్రభుత్వం ఈ సమస్య లపై సానుకూల ంగా స్పందించాలని, లేని పక్షంలో ఆందోళనలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఐ.ఏ.ఎల్.నగర అధ్యక్షులు యం. నారాయణ స్వామి, ఉపాధ్యక్షులువరప్రసాద్, సీనియర్ న్యాయవాదులు ఎర్రిస్వామి,చంద్రశేఖర్,ప్రకాష్‌రెడ్డి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ భాస్కర్, కల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.